కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శనివారం 18 అక్టోబర్ 2025 | 16 పేజీలు



# దళారుల దందా..!

- దగాపడుతున్న పత్తి రైతు
- పల్లెల్లో పాగా వేసిన వ్యాపారులు
- జోరుగా పత్తి కొనుగోలు
- ఇంకా ప్రారంభం కాని సీసీఐ
- మద్దతుధర కోల్పోతున్నారైతు
- సీసీఐని ప్రారంభించాలంటున్నారైతులు

2లో



కోనరావుపేట రూరల్, ప్రభాతవార్త: ఈ సీజన్ లో పత్తి రైతుకు ప్రతికూల వాతావరణం కనిపిస్తుంది. పంట సాగు ప్రారంభం నుంచి భారీగా వర్షాలు కురియడంతో పత్తి పంట దిగుబడులు తగ్గాయి. అయితే ప్రభుత్వం కల్పించే మద్దతు ధర పైనే ఆధార పడ్డారు.పత్తిని ఇంట్లో నిల్వ చేశారు. సీసీఐ సెంటర్లు ప్రారంభం అయితే మద్దతు ధర పొందవచ్చనే గంపేడు ఆశతో ఉన్నారు. రైతుల ఆసరాను అవకాశంగా తీసుకున్న దళారులు పల్లెలో పాగా వేశారు. మద్దతు ధర ఇవ్వకుండా పత్తి కొనుగోలు చేస్తున్నారు. మెట్ట ప్రాంతమైన మండలంలో ప్రధానంగా వరి, పత్తి పంటలు సాగుచేస్తారు. నిజామాబాద్, కనగర్తి, ధర్మారం, కొలనూరు, సుద్దాల, పల్లిమక్త, నాగారం, మల్కపేట గ్రామాల్లో అత్యధికంగా పత్తి సాగు చేశారు. వాతావరణం లో చోటుచేసుకున్న మార్పులతో పంట దిగుబడి తగ్గడం వల్ల ఎకరాకు 5 క్వింటాల్ నుంచి 6 క్వింటాలు వరకు మాత్రమే వచ్చిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## డిసిసి రేసులో

# అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

## వర్గపోరుకు దూరం

### విద్యావేత్తగా, సౌమ్యుడిగా సుపరిచితుడే...

2లో



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పదుల సంఖ్యలో ఆశావహులున్నారు. ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడిగా ఉన్న కవ్వంపల్లి సత్యనారాయణ మానకొండూరు ఎమ్మెల్యేగా గెలుపొందడంతో, అప్పుడే డిసిసి అధ్యక్షుడి బాధ్యతలు మరొకరికి అప్పగించాలి.అయితే సుదీర్ఘకాలం తర్వాత పార్టీ అధికారంలోకి రావడంతో పార్టీ శ్రేణులను సంతృప్తి చేసేందుకు పదవుల పంపిణీ చేయాల్సి ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఇతర పార్టీల నుండి వలసలు కొనసాగడంతో అధ్యక్ష బాధ్యతలు ఎవరికీ అప్పగించలేదు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు జరగనుం డటంతో పదవుల పంపిణీ తప్పనిసరైంది. ఈ క్రమంలో జిల్లా అధ్యక్షుడి ఎంపిక పారదర్శకంగా ఉండేందుకు పీసీసీ కసరత్తు చేసింది.అందులో బాగంగా ప్రత్యేక పరిశీలకులకు కాంగ్రెస్ అధిష్టానం బాధ్యత అప్పజెప్పింది.

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త

## చత్తీస్‌ఘడ్ సిఎం ఎదుట 208 మంది మావోయిస్టుల

# లొంగుబాటు..

### యాక్షన్ టీం కమాండర్ ఆశన్నతో సహా..
### అగ్రనేతల లొంగుపాటు అంత అయోమయం..



2లో

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: అపరేషన్ కగార్‌లో భాగంగా దక్షిణ భారతంలో అంత అయోమయం నెలకొంది. వ్యూహాత్మకంగానే ప్రజలు, ప్రజాసంఘాలు ఊహించినట్లుగానే మావోయిస్టు ద్వితీయ శ్రేణి అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోను దాదా 61మంది లొంగిపోయిన రెండోవ రోజే మావోయిస్టు యాక్షన్ టీం కమాండర్ కేంద్ర కమిటీ సభ్యుడు తక్కల్లపల్లి వాసుదేవారావు అలియాస్ ఆశన్న అలియాస్ రూపేష్ 208మందితో శుక్రవారం చత్తీస్‌ఘడ్ సిఎం విష్ణుదేవ్ సాయి, హోంమంత్రి విజయ్‌శర్మల ముందు ఆయుదాలు అప్పగించి లొంగిపోయారు. ఆశన్న స్వస్థలం ములుగు జిల్లా నర్సింగాపూర్ గ్రామవాసి 40 ఏళ్ల పాటు అజ్ఞాతంలో అప్పటి పీపుల్స్‌వార్ పార్టీలో చేరి అంచలంచెలుగా ఎదిగి అనేక సంఘటనల్లో ప్రత్యేక్షంగా, పరోక్షంగా పాల్గొన్న ఆశన్న నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు టార్గెట్‌గా నిలిచారు.

## జిల్లా రవాణా అధికారి చేతుల మీదుగా డాడిస్ రోడ్ ఫ్రాంచేజ్ ప్రారంభం...

### సరికొత్త ఆవిష్కరణ డాడీస్ రోడ్డు... డిటిఓ శ్రీనివాస్



2లో

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త : జగిత్యాల జిల్లా తాటిపల్లి రవాణా శాఖ కార్యాలయంలో డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ యం.శ్రీనివాస్ డాడీస్ రోడ్ ఫ్రాంచైజ్ ను ప్రారంభించి డాడిస్ రోడ్ క్యుఆర్ స్టిక్కర్ ను ఆవిష్కరించారు. అనంతరం డాడీస్ రోడ్ ఆఫ్ జగిత్యాల జిల్లా సేల్స్ మేనేజర్‌లు ఆడెపు వెంకటేష్,కందుకూరి స్వామిలు వాహనాలు నడిపే వారికి డాడీస్ రోడ్ ఆఫ్ స్టిక్కర్ ఎలా ఉపయోగపడుతుందో వివరణ ఇచ్చారు.వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి డాడీస్ రోడ్ స్టిక్కర్ రక్షణ కవచంలా పనిచేస్తుందని తెలిపారు.

## ధాన్యం కొనుగోలు పకడ్బందీగా నిర్వహించాలి..

### రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలుకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలి..ప్రణాళికాబద్ధంగా వరి ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలిజిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



16లో

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ధాన్యం కొనుగోలు పకడ్బందీగా నిర్వహించడం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లో ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...

# డిసిసి రేసులో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పదుల సంఖ్యలో ఆశావహులున్నారు.ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడిగా ఉన్న కవ్వంపల్లి సత్యనారాయణ మానకొండూరు ఎమ్మెల్యే గా గెలుపొందడంతో, అప్పుడే డిసిసి అధ్యక్షుడి బాధ్యతలు మరొకరికి అప్పగించాలి.అయితే సుదీర్ఘకాలం తర్వాత పార్టీ అధికారంలోకి రావడంతో పార్టీ శ్రేణులను సంతృప్తి చేసేందుకు పదవుల పంపిణీ చేయాల్సి ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఇతర పార్టీల నుండి వలసలు కొనసాగడంతో అధ్యక్ష బాధ్యతలు ఎవరికీ అప్పగించలేదు.ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు జరగనుండటంతో పదవుల పంపిణీ తప్పనిసరైంది. ఈ క్రమంలో జిల్లా అధ్యక్షుడి ఎంపిక పారదర్శకంగా ఉండేందుకు పీసీసీ కసరత్తు చేసింది.అందులో బాగంగా ప్రత్యేక పరిశీలకులకు కాంగ్రెస్ అధిష్టానం బాధ్యత అప్పజెప్పింది.పరిశీలనకు వచ్చిన వారి ముందు అధ్యక్ష పోటీదారులు బాహాబాహీకి దిగిన సంగతి తెలిసిందే.పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అన్ని తట్టుకొని నిలబడినవారికి అధ్యక్ష బాధ్యతలు ఇవ్వాలని కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు..అయితే జోడు పదవులకు అవకాశం ఇవ్వవద్దని ఉండటంతో పార్టీకి వెన్నంటి ఉండేవారిని ఎంపిక చేయాలని అధిష్టానం భావిస్తున్నట్లు సమాచారం.అంతేకాకుండా అందరినీ కలుపుకొని పోయే వ్యక్తికి అవకాశం ఇవ్వాలని చూస్తున్నట్లు తెలుస్తుంది.అయితే ఇప్పటికే గ్రూప్ రాజకీయాలు మొదలుకావడంతో పరిశీలకులకు కూడా అధ్యక్షుడి ఎంపిక తలనొప్పిగా మారింది.జిల్లా అధ్యక్ష పదవిలో ఉండటం ద్వారా వచ్చే ఎన్నికలకు సిద్ధం కావాలని భావిస్తున్న నేతలకు స్థానిక సమరం ఉందన్న సంగతి మరిచారు. అయితే పార్టీ అభ్యర్థిగా,పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేసిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కూడా జిల్లా అధ్యక్ష రేసులో ఉన్నారు.విద్యావేత్తగా,సౌమ్యుడిగా పేరు ఉన్న నరేందర్ రెడ్డి ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ గ్రూప్ రాజకీయాలు చేయకుండా పార్టీ నేతలందరితో సఖ్యత కోనసాగిస్తున్నారు.రాబోయే స్థానిక ఎన్నికలకు కూడా కార్యకర్తలను సన్నద్ధం చేయాలని ముందడుగు వేస్తున్న నరేందర్ రెడ్డి పేరును అధిష్టానం పరిశీలనలోకి తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.కార్యకర్తల అవసరాలను తీరుస్తూ,నాయకులను తయారుచేయడమే లక్ష్యంగా ఎన్నికలకు సిద్ధం కావాలని కేడర్ కు సూచిస్తూ ముందుకు సాగుతుండటం కూడా అతనికి కలిసివచ్చే అవకాశంగా మారింది.మరోవైపు కార్పొరేషన్ ఎన్నికలు జరిగితే మున్సిపల్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని ప్రణాళికలు రచిస్తున్న నరేందర్ రెడ్డికి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించే అవకాశం కూడా ఉంది.ఎన్నికలంటే ఒకవైపు ఆర్థిక వనరులతో కూడుకున్న అంశమే కావడం,పార్టీ కోసం అవసరాలకు మించి చేయడం కూడా నరేందర్ రెడ్డికి కలిసివచ్చే అంశంగా మారిందనే చెప్పుకోవచ్చు.సుదీర్ఘ కాలం విద్యావేత్తగా ఉమ్మడి కరీంనగర్,ఆదిలాబాద్ జిల్లాలతో పాటు ఇతర ప్రాంతాల్లో పేరు పొందిన నరేందర్ రెడ్డికి అవకాశం ఇవ్వడం ద్వారా రెండు జిల్లాలో పార్టీ మరింత బలంగా మారుతుందనేది పిసిసి పెద్దల ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది.అదే నిజమైతే జిల్లా అధ్యక్ష బాధ్యతలు నరేందర్ రెడ్డికి అప్పగించడం లాంఛనంగా మారుతుంది.

# చత్తీస్‌ఘడ్ సిఎం ఎదుట 208 మంది మావోయిస్టుల లొంగుబాటు..

## యాక్షన్ టీం కమాండర్ ఆశన్నతో సహా.. అగ్రనేతల లొంగుపాటు అంత అయోమయం..


**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** రెండు రోజుల క్రితం మహారాష్ట్ర సిఎం ఎదుట మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ సోనుదాదా తన అనుచరులతో లొంగిపోవడంతో ఆశన్న దండకారణ్యంలో తన వెంట ఉన్న 208మంది మావోయిస్టు నేతలు డివిజన్ కమిటీ నాయకులు, సబ్‌డివిజన్ కమిటీ నాయకులు, సభ్యులతో ఆయుదాలు అప్పగించి లొంగిపోవడం సంచలనంగా మారింది. ఈ లొంగుపాటు భారతదేశంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో చర్చానీయంశంగా మారింది. ఈ లొంగుపాటు మావోయిస్టు పార్టీకి తీవ్రమైన ఎదురుదెబ్బ అని, పరిశీలకులు భావిస్తున్నారు. చత్తీస్‌ఘడ్‌లోని మాడ్, బస్తర్ ఏరియాలో మావోయిస్టు పార్టీ దాదాపు తుడిచిపెట్టుకు పోయినట్లేనని బస్తర్ జిల్లా జగ్దల్‌పూర్ పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడిస్తున్నారు. నక్సలైట్ లొంగుపాటు కార్యక్రమాలలో ఆశన్న వెంట ఉన్న వారందరు జనజీవన స్రవంతిలోకి వచ్చారని, మావోయిస్టు పార్టీ చరిత్రలోనే ఇది అతిపెద్ద లొంగుపాటు పర్వమని పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు. లొంగిపోయిన వారిలో సిసిఎం, కేంద్ర కమిటీ సభ్యులు ఆశన్న ఒకరు కాగా, డికె ఎస్‌జెడ్‌సి నలుగురు, రీజనల్ కమిటీ సభ్యులు ఒకరు, డివిసిఎం డివిజన్ కమిటీ సభ్యులు 21మంది, ఎసిఎం అదనపు కమిటీ మెంబర్లు 61మంది, మావోయిస్టు పార్టీ సభ్యులు 98మంది, పిఎల్జిఏ సభ్యులు, ఆర్‌పిసి సభ్యులు 22మంది మొత్తం 208మంది కాగా, వారిలో 110మంది మహిళలు, 98మంది పురుషులు ఉన్నారు. లొంగిపోయిన వారు ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి ముందు 47 ఎకె 47 రైఫిల్స్, 17 ఎస్‌ఎల్‌ఆర్‌లు, ఐఎన్‌ఎస్‌ఏఎస్ 23, ఐఎన్‌ఎస్‌ఏఎస్ ఎల్‌ఎంజి 1, 303 రైఫిల్స్ 36, కార్బన్ 4, బిజిఎ లాంచర్లు 11, 12బోర్ గన్స్ 41, పిస్తోల్ 1, 153 ఆయుదాలను ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయి, హోంమంత్రి విజయశర్మల ముందు పోలీసులు అప్పగించారు. వీరి లొంగుబాటుతో స్పెషల్ పార్టీ ఉన్నతాధికారుల్లో ఆనందోత్సహాలు వెల్లువిరుస్తున్నాయి. మల్లోజుల లొంగిపోయిన మరుసటి నాడే మరో అగ్రనేత ఆశన్న 208మందిలో డివిజన్ కార్యదర్శి రజిత, ఇద్దరు దండకారణ్య సభ్యులు, డివిజన్ కమిటీ సభ్యులు లొంగిపోవడం పోలీసుల విజయమని భావిస్తున్నారు.

### ఆశల పల్లకిలో ఆశన్న.. క్లిష్ట పరిస్థితుల్లో తప్పని నిర్ణయం..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2024జనవరి నుండి ఆపరేషన్ కగార్ పేరుతో సాంకేతిక పరిజ్ఞానాన్ని అరచేతిలో పెట్టుకుని సాటిలైట్ ఛానల్ కెమెరాలు, డ్రోన్ వ్యవస్థ, ఇన్‌ఫార్మర్ వ్యవస్థ అనేక సమాచార వ్యవస్థలను ఏర్పాటు చేసుకుని వేల కిలోమీటర్ల దూరంలో ఇరవై వేల మంది భద్రత బలగాలతో దండకారణ్యాన్ని అష్టదిగ్బంధాన్ని చేసి, రాత్రి, పగలు తేడా లేకుండా దండకారణ్యాన్ని జల్లెడ పడుతుండడంతో మావోయిస్టు అగ్రనేతలతో సహా సభ్యుల వరకు ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని, మరెంతో మంది లొంగిపోయారని, ముప్పెట జరుగుతున్న దాడులతో ఊపిరి పీల్చుకోలేని రోజులు గడుపుతున్న తరుణంలో క్లిష్ట పరిస్థితుల్లో లొంగుపాటు నిర్ణయం తీసుకున్నట్లు తక్కలపల్లి వాసుదేవా రావు అలియాస్ ఆశన్న లొంగుపాటు సందర్బంగా విలేకరుల ఎదుట మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆహ్వానం మేరకు తప్పనిసరి పరిస్థితుల్లో 40 సంవత్సరాల హింసమార్గాన్ని వదిలి, జనజీవన స్రవంతిలోకి రావాలని నేను మా అనుచరులు నిర్ణయించుకున్న అనంతరం లొంగుపాటుకు ముందడుగు వేసామని వాసుదేవరావు వెల్లడించారు. లొంగుపాటుకు ముందు తన సహాచరులను ఉద్దేశించి ఆశన్న భావాద్వేగంగా మాట్లాడారు. ఇది లొంగుపాటు మాత్రమే కాదు.. శాంతియుత పోరాటానికి ప్రజలు కోరుకుంటున్న మార్పుకు అనుగుణంగా ప్రభుత్వం మా షరతులకు అంగీకరం తెలిపిందని ఆశన్న వెల్లడించారు. అనేక రాష్ట్రాలలో జైళ్లలో ఉన్న మావోయిస్టు సభ్యులను విడుదల చేయాలని, మూలవాసీ బచావ్, మంచు సంస్థపై నిషేదాన్ని ఎత్తివేయాలని, షరతులు అమలయ్యేలా ప్రభుత్వాన్ని కోరమని లొంగుపాటు సందర్బంగా ఆశన్న వెల్లడించారు.

### ఆశన్న అంటే అల్లటప్ప వ్యక్తి కాదు.. వంద మంది హెడ్మాలతో సమానం..

ములుగు గడ్డపై పుట్టిన తెలంగాణ పోరుబిడ్డ తక్కల్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న అలియాస్ రూపేష్ మావోయిస్టు పార్టీలో అల్లటప్ప వ్యక్తి కాదు.. ఎక్కడ ఉన్నతస్థాయి రాజకీయ, పోలీస్ అధికారులను అంతమొందించాలన్న ఆశన్న గీసిన గీతమీద శత్రువును నిలబెట్టి తుదముట్టించే సంకల్పబలం శాస్త్రీయ కోణం ఆయన ఒక్కడికి సాధ్యం. అలాంటి కోణాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆయన గీసిన గీత పైకి వచ్చి ప్రాణాలు కోల్పయిన వారు ఎందరో ఉన్నారు. అలాంటి వారిలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నారా చంద్రబాబు నాయుడుపై 2003 ఆక్టోబర్ 1న జరిగిన దాడిలో కీలకపాత్ర ఆశన్నదేనని పోలీస్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా 1999లో రాజకీయ, పోలీస్ అధికారుల హత్యతో ఆశన్నకు సంబంధం ఉన్నదని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల పోలీస్ వర్గాల రికార్డులు తేటతెల్లం చేస్తున్నాయి. నాటి ఉమ్మడి రాష్ట్రంలో హోం మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి బాంబ్ బ్లాస్ కేసులో ఆశన్నే సూత్రదారి, పాత్రదారి అని మాజీ సిఎం నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డిపై రెండుసార్లు దాడి చేసిన సంఘటనల్లో ఆశన్న ప్రమేయం ఉందని పోలీస్ వర్గాలు చెబుతున్నాయి. ఉమేష్‌చంద్ర హత్యకేసుల్లో ఆశన్న గీసిన స్కెచ్ ప్రకారంగా హత్య జరిగిందని రికార్డులు చెబుతున్నాయి. చత్తీస్‌ఘడ్‌లోని అంబుజ్‌ముడ్ ప్రాంతంలో, ఎవోబి ప్రాంతంలో ఆశన్న చురుకుగా పనిచేసి, అనేక పోలీస్ క్యాంపులపై దాడుల్లో ప్రముఖ పాత్ర పోషించాడని పోలీస్ రికార్డులు వెల్లడిస్తున్నాయి.



# జిల్లా రవాణా అధికారి చేతుల మీదుగా డాడిస్ రోడ్ ప్రాంచేజ్ ప్రారంభం...

### వాహన భద్రతలో సరికొత్త ఆవిష్కరణ డాడిస్ రోడ్డు... డిటిఓ శ్రీనివాస్

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :** జగిత్యాల జిల్లా తాటిపల్లి రవాణా శాఖ కార్యాలయంలో డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ యం.శ్రీనివాస్ డాడీస్ రోడ్ ఫ్రాంచైజ్ ను ప్రారంభించి డాడిస్ రోడ్ క్యుఆర్ స్టిక్కర్ ను ఆవిష్కరించారు.అనంతరం డాడీస్ రోడ్ ఆప్ జగిత్యాల జిల్లా సేల్స్ మేనేజర్ లు ఆడెపు వెంకటేష్,కందుకూరి స్వామి లు వాహనాలు నడిపే వారికి డాడీస్ రోడ్ ఆప్ స్టిక్కర్ ఎలా ఉపయోగపడుతుందో వివరణ ఇచ్చారు.వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి డాడీస్ రోడ్ స్టిక్కర్ రక్షణ కవచంలా పనిచేస్తుందని తెలిపారు.వాహనాలకు "డాడీస్ రోడ్ ఆప్" క్యూఆర్ కోడ్ స్టిక్కర్ వేసుకోవడం వల్ల 8 రకాల ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు.ప్రమాద సందేశం,రక్త నిధి, పార్కింగ్ సమస్య, పత్రములు భద్రపరచుట, రిమైండర్లు, లాక్ హెచ్చరిక, టోయింగ్ హెచ్చరిక లాంటి ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు.అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న మనిషి ప్రాణాలు కాపాడటమే "డాడీస్ రోడ్ యాప్" ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో ప్రాణాపాయ స్థితి నుంచి మనల్ని మనం కాపాడుకునేందుకు డాడీస్ రోడ్ క్యూఆర్ కోడ్ స్టిక్కర్ ఎంతో ఉపయోగపడుతుందని ఈ యాప్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవడం ద్వారా ప్రమాదం జరిగిన వెంటనే బంధువులకు సమాచారం అందజేస్తుందని తెలిపారు.ఈ యాప్ ద్వారా బ్లడ్ అవసరమైన వైద్య సేవలు ,వాహనాల రాంగ్ పార్కింగ్ చేసిన అలర్ట్ మెసేజ్ వస్తుందన్నారు. వివరాలు తెలుసుకున్న డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ యం. శ్రీనివాస్ మాట్లాడుతూ డాడిస్ రోడ్ ఆప్ ఒక అద్భుతమని గోల్డెన్ అవర్స్‌లో వాహన దారులకు రక్షణ కవచంలో ఉపయోగపడే కాపాడుతుందని ఇటువంటి యాప్ తయారు చేసిన యాజమాన్యానికి మరియు జగిత్యాల జిల్లా డాడీస్ రోడ్ సేల్స్ మేనేజర్లు ఆడెపు వెంకటేష్,కందుకూరి స్వామి లకు సేల్స్ ఎగ్జిక్యూ టివ్ లకు అభినందనలు తెలిపారు.అనుకోని ప్రమాదాల భారి నుండి మనల్ని మనం కాపాడుకునేందుకు డాడీస్ రోడ్ ఆప్ క్యూఆర్ స్టిక్కర్‌ను జిల్లాలో వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు ఉపయోగించుకోవాలని డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ యం.శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.వి.ఐ సిహెచ్ రామరావు,డాడీస్ రోడ్ ఎగ్జిక్యూటివ్స్ సామల వెంకటేష్,పర్వతం సతీష్,పర్వతం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దళారుల దందా..!

మొదటిపేజీ తరువాయి

పల్లెల్లో దళారుల పాగాపత్తి కొనుగోలు చేసేందుకు దళారులు పల్లెల్లో పాగా వేశారు. కేవలం క్వింటాల్ కు రూ. 5 వేల నుంచి రూ. 5500లు మాత్రమే చెల్లిస్తున్నారు. దాదాపు క్వింటాల్ కు రూ. 3 వేల వరకు నష్ట పోతున్నారు. త్వరగా సీసీఐ ప్రారంభించి, పత్తి కొనుగోలు చేపట్టాలని రైతు లు కోరుతున్నాను.పత్తి రైతులకు యాప్ తిప్పలుపత్తిని కొనుగోలు చేసేందుకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) అందు బాటులోకి తీసుకొచ్చిన కపాస్ కిసాన్ యాప్ తో పత్తి రైతు లు ఆందోళన చెందుతున్నారు. మార్కెట్లో పంట దిగుబడుల రద్దీని తగ్గిం చి పత్తి కొనుగోళ్లను సజావుగా నిర్వహించేందుకు సీసీఐ కపాస్ కిసాన్ యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది. పత్తిని సీసీఐకి విక్రయిం చే రైతులు వారం రోజుల ముందుగానే ఈ యాప్లో స్లాట్ బుకింగ్ చేసు కోవాలి. ఆ తర్వాతనే కొనుగోలు కేంద్రానికి పంటను తరలించి అమ్ముకోవా ల్సి ఉంటుంది. ప్రతీ రైతు ఆండ్రాయిడ్ ఫోన్ ను తప్పనిసరిగా కలిగి ఉండి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలి. దీని ద్వారానే పత్తిని అమ్ముకోవాల్సి న పరి స్థితి ఏర్పడింది. కానీ గ్రామాల్లో చాలా మంది రైతులకు ఇప్పటికీ స్మార్ట్ ఫోన్లు అందుబాటులో లేవు. దీంతో ఇతర రైతులపై ఆధారపడాల్సి వస్తుంది. ముఖ్యంగా కౌలు రైతులు పత్తిని అమ్ముకోవాలంటే భూ యజమానుల సహకారం తప్పనిసరిగా మారింది.గత ఐదేళ్లుగా పత్తి ధరలుగత ఐదేళ్లుగా ప్రభుత్వం పత్తి ధరను ఈ క్రింది విధంగా పకటించింది.

**202021 : రూ.5,825** **202122 : రూ.6,025**

**202223 : రూ.6,080** **202324 : రూ.7,020**

**202425 : రూ.7,521** **202526 : రూ .8,110**

కానీ దళారులు మాత్రం కనీస ధర చెల్లించకుండా రైతులను నిండా ముంచు తున్నారు. అంతే కాకుండా కాలం చెల్లిన కాంటల తో తూకం వేస్తూ, రైతు ను మోసం చేస్తున్నారు. డిజిటల్ కాంటలతో తుకాలు చేపట్టాలని అధికా రులు చూచిస్తున్నా దళారులు పాటించడంలేదు. ఇప్పటికైనా దళారుల చేతి లో రైతు మోసపోకుండా చర్యలు తీసుకోవడంతో, వెంటనే సీసీఐ కేంద్రాలను ప్రాభించాలని రైతులు కోరుతున్నాను.



# ప్రతి కేసును క్షుణ్ణంగా పరిశీలించాలి

**జిల్లా వైద్య అధికారి ప్రమోద్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

ప్రతి కేసును క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా వైద్య అధికారి ప్రమోద్ కుమార్ పేర్కొన్నారుస్థానిక జిల్లా వైద్యాధికారి కార్యాలయంలోజిల్లా వైద్యాధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో చైల్డ్ డెత్ రివ్యూ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2025 ఏప్రిల్ నెల 1వ తేదీ నుండి ఇప్పటివరకు జరిగిన 40 లో 10 మంది చిన్నపిల్లల మరణాలపై డెత్ ఆడిట్ నిర్వహించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు సమీక్ష సమావేశంలో పాల్గొని మరణాల నివేదికలను సమర్పించారు. ప్రతి ఒక కేసును క్షుణ్ణంగా విచారించి పలు సూచనలు చేశారు. ఎక్కువగా ప్రీ టర్మ్ బేబీస్, కన్జెంటల్ హార్ట్ డిసీజెస్ మరియు ఆస్పిరేషన్ కేసులు ఉన్నాయి. ఎక్కువగా ప్రీ టర్మ్ డెలివరీలు, కవల పిల్లలు లో ఎక్స్ట్రీమ్ లో బర్త్ వెయిట్ కారణంగా చనిపోయారని వీరికి ఎం సి హెచ్ లో వెంటి లేటర్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లయితే నివారించవచ్చని తెలిపారు. ముఖ్యంగా నివారించ తగిన మరణాలపై పలు సూచనలు చేశారు. తల్లులు తమ పిల్లలకు పాలు ఇచ్చిన తర్వాత భుజం మీద వేసుకొని బర్పింగ్ చేయవలెనని , నెమ్మదిగా వెన్నుపై తట్టవలనని, త్రేన్పులు వచ్చిన తర్వాత మాత్రమే పిల్లలని పడుకోబెట్టవలెనని పసిపిల్లలకు స్నానం చేయించేటప్పుడు చాలా జాగ్రత్తగా నోట్లోకి నీరు పోకుండా




చూడవలెనని తెలిపారు . ప్రతి మహిళా ఆరోగ్య కార్యకర్త మరియు ఆశ కార్యకర్త గృహ సందర్శన సమయంలో డెలివరీ అయిన బాలింతలకు కచ్చితంగా కౌన్సిలింగ్ చేయవలెనని ఆదేశించారు. ఇలా చేయడం వల్ల చాలా మటుకు ఆస్పిరేషన్ మరణాలను నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ డెత్ రివ్యూ కమిటీ మెంబర్స్ ప్రోగ్రాం ఆఫీసర్ చైల్డ్ హెల్త్ ఇమ్యునైజేషన్ డాక్టర్ ఏ శ్రీనివాస్, జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి, డాక్టర్ అర్చన, ,పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అర్జున్ ,గైనకాలజిస్ట్ డాక్టర్ హరిత పవన్, మత్తు వైద్య నిపుణులు డాక్టర్ సుధీర్ మండలంలోని వైద్యాధికారులు హెల్త్ ఎడ్యుకేటర్ తరాల శంకర్, హెచ్ ఈ ఓ రాజేశం, ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్‌కు బిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు

**ఈనెల 18న తెలంగాణ బీసీ జేఏసీ బంద్‌లో పాల్గొంటాం**

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

ఈ నెల 18న తెలంగాణ బిసి జేఏసీ ఇచ్చిన బంద్ ను విజయవంతం చేస్తామని,బంద్ కు బిఆర్ ఎస్ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ చిగురుమామిడి గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకవరం శివప్రసాద్ తెలిపారు. శుక్రవారం రోజున కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ బీసీ నాయకులు శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీల విషయంలో కాంగ్రెస్, బిజెపిలు కలిసి బీసీలను మోసం చేస్తున్నాయన్నారు.న్యాయస్థానాల్లో నిలబడని జీవోలతో కాంగ్రెస్ పార్టీ బీసీలను మభ్యపెడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన మోసపూరిత విధానాలతో బీసీలను 42శాతం రిజర్వేషన్ దక్కకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మలుచుకునేందుకు ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ ఇవ్వడం కాదని,చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.420హామీలతో ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ బిజెపి అండతో బీసీల ఆత్మ అభిమానంతో ఆడుకుంటుందన్నారు. వెంటనే బీసీలకు 42శాతం రిజర్వేషన్ వచ్చేలా పార్లమెంట్లో బిల్లు పెట్టాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకవరం శివప్రసాద్,మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు జక్కుల రవీందర్, రైతు బంధు మాజీమండల అధ్యక్షులు పెనుకుల తిరుపతి, మండల ఉపాధ్యక్షులు పెసరి రాజేశం,చెరుకు సంజీవ్ కుమార్.బండారిపల్లి చంద్రంగౌడ్,మాజీసర్పంచ్ బోయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బంద్ కు మద్దతుగా 150 మోటర్ సైకిళ్ళతో ర్యాలీ


**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

చిగురుమామిడి మండల వ్యాప్తంగా బీసీ జేఏసీ బంద్ కు మద్దతుగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం రోజున బీసీ చైతన్యర్యాలీ నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన దాదాపు 150 మోటర్ సైకిళ్ళు మండల కేంద్రం నుండి బయలుదేరి అన్ని గ్రామాలలో తిరుగుతూ బీసీ చైతన్య ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు రిజర్వేషన్లు అమలు అయ్యే విధంగా కృషి చేయాలని అన్నారు. బీసీల భవిష్యత్తు కోసం, జాతి అభివృద్ధి కోసం, ఆత్మ గౌరవం కోసం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యేంత వరకు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ఈనెల 18న రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు విద్యా ఉద్యోగ వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు శ్రీ రామోజీ రాజ్ కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు తాళ్ల పెల్లి తిరుపతి, మండల యూత్ అధ్యక్షులు గుడిసె మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి గట్టు ప్రశాంత్, పెసరి శ్రీనివాస్, ముంజ వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షులు శిరవేణి సంపత్, బరిగల సదానందం, ముసాపూరి సంపత్, పెసరి మొగిలి, పిల్లి కొమురయ్య, కందుకూరి శ్రీనివాస్, బింగి రాజేంద్రప్రసాద్, గుడిసె ఓదేలు, కూన తిరుపతి, దంచనోజుచంద్రశేఖర్,మండల నాయకులు మూల శ్రీనివాస్, కూరల కిషోర్,చొప్పదండి సాయి, పొన్నం రాజు, నల్గొండ దశరథం, పిట్టల రాజు తదితరులు పాల్గొన్నారు.



## న్యాయ విజ్ఞాన సదస్సు

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**




తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేష్ నుస్తులాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ను సందర్శించి న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు వినయ విధేయతలు విద్యార్థులతో మృతిస్తూ సైబర్ లాస్ బాల్య వివాహాల నిరోధక చట్టం, ఇతర చట్టాలపై అవగాహన ఏర్పరిచారు విద్యార్థులు బాల్యం నుండే మంచి నడవడికను అలవర్చుకోవాలని చదువుకుంటే మంచి నడవడిక ముఖ్యమని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో ఏదైనా న్యాయసహాయమైన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేష్ తో పాటు లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తనకు మహేష్,న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ ఎ కిరణ్ కుమార్,పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## విద్యార్థులకు చేతిరాత పోటీలు

**చిగురుమామిడి, ప్రభాతవార్త:**చిగురుమామిడి మండలంలోని చిన్న ముల్కనూరులో గల మోడల్ స్కూల్ నందు హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు శుక్రవారం రోజున చేతిరాత పోటీలు నిర్వహించి చేతిరాతలో మంచి ప్రతిభ కనబరిచిన పదిమంది విద్యార్థులకు శంకర్ నారాయణ డిక్షనరీలను ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్, మోడల్ స్కూల్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రాములు చేతుల మీదగా విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా అధ్యాపక బృందము మాట్లాడుతూ నేర్చుకున్న విషయాన్ని రాయడం వల్ల ఎక్కువ కాలం గుర్తుంటుందని, రాయడం వల్ల మెదడులోని వివిధ భాగాలు యాక్టివేట్ అవుతాయన్నారు.అనంతరం మంచి ప్రతిభ కనబరిచిన కౌశిక్, బి కావ్య శ్రీ, సిహెచ్ మేఘ శ్రీ, జీ విద్యా హర్షిత్, ఎస్ స్వాతిక, ఏ అశ్వంత్ రెడ్డి, ఎన్ అనుశ్రీ, జే రోహిణి, ఆర్ స్పందన, పి



అక్షితలను అభినందించారు. ఈ కార్యక్రమంలో శి.రాములు, ఇర్షాద్ అలీ, వేణు నవీన్, ఝాన్సీ, కళ్యాణి ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## జీవితంపై విరక్తితో గడ్డి మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

**జగిత్యాల,రూరల్ ప్రభాత వార్త:**

జగిత్యాల మండలం రూరల్ పొలస గ్రామానికి చెందిన ఆరే భూమయ్య 48 గత కొన్ని రోజుల నుండి తాగుడుకు బానిసై జీవితంపై విరక్తి చెంది గురువారం రోజున రాత్రి సమయంలో తన ఇంట్లో గడ్డి మందు తాగడంతో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు చికిత్స పొందుతూ ఆసుపత్రిలో రాత్రి మృతి చెందాడు మృతుడి కొడుకు అరే శివకుమార్ ఫిర్యాదు తో జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మంథనిలో కోట్లు ముంచిన కేటుగాడి అరెస్టు

**మంథని ప్రభాతవార్త:**

మంథని పట్టణంలో వ్యాపారాల పెట్టుబడి పేరిట భారీ ఎత్తున అప్పులు తీసుకొని నమ్మించి మోసం చేసిన కేటుగాడు బంధం చంద్రశేఖర్ ను పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారు. మంథని పట్టణానికి చెందిన బండారి రాజేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం రాత్రి బంధం చంద్రశేఖర్ ను మంథని పోలీసులు అరెస్ట్ చేసి మంథని కోర్టులో జడ్జి లేని కారణంగా గోదావరిఖని జడ్జి ఎదుట హాజరుపరచి కరీంనగర్ జైలుకు రిమాండ్ చేయడం జరిగింది. బాధితుల వద్ద రూ. 5 కోట్ల నుండి రూ.6 కోట్ల మేరకు పథకం ప్రకారము నమ్మించి సుమారు 25 మంది బాధితుల నుండి వడ్డీ ఎక్కువ ఇస్తాను అని ఆశ చూపి కోట్ల వసూలు చేసినట్లు సమాచారం. మంథని పరిధిలో జులాయిగా తిరుగుతూ మోసాలకు పాల్పడుతున్న చంద్రశేఖరను కఠినంగా శిక్షి ంచాలని బాధితులు కోరుతున్నారు. మరో బాధితుడు ఆకుల కిరణ్ మాట్లాడుతూ భర్త కు తెలియకుండా భార్య దగ్గర భార్యకు తెలియకుండా భర్త దగ్గర లక్షల రూపాయలు అప్పులు తీసుకొని మోసం చేశారని బ్యాంకులను సైతం తప్పుడు డాక్యుమెంట్లు పెట్టి మోసం చేసి లక్షల రూపాయలు అప్పులు చేశాడని ఆయన పేర్కొన్నారు ఇలాంటి మోసగాళ్లను నమ్మి ఎవరు అప్పులు ఇవ్వకూడదని సూచించారు. బంధం చంద్రశేఖర్ పై మరో ఐదుగురు బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వారెంట్లు పెండింగ్లో ఉన్నట్లు సమాచారం. హెడ్మాస్టర్ తాడిచర్ల రాజేశ్వరరావు, ఆకుల కిరణ్, కమ్మగోని రవి లు పోలీసులు ఫిర్యాదులు చేసినట్లు సమాచారం.

## పర్యావరణహిత దీపావళిపై విద్యార్థులకు అవగాహన

**రుద్రంగి ప్రభాత వార్త:**



దీపావళి పండగను పురస్కరించుకొని రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఉపాధ్యాయులు శుక్రవారంవిద్యార్థులకు పర్యావరణహిత దీపావళిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి మాట్లాడుతూ పర్యావరపరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఉప్పులూటి వినయ్ సహకారంతో విద్యార్థులకు మట్టి ప్రమిదలను తయారు చేయు విధానం నేర్పించడం జరిగిందన్నారు.పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులు భాగస్వాములై పర్యావరణహితమైన దీపావళి జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆహార నాణ్యత పాటించాలి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** కోరుట్లలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హాజీపురాలో మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీవో వోదెల రామకృష్ణ తనిఖీ చేశారు. పిల్లలకు పెట్టే ఆహారం నాణ్యతగా ఉండాలని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ తప్పక పాటించాలని, తరగతి గదులు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం పిల్లలతో పాటు సహాపంక్తి భోజనం చేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిశత్ అంజుమ్, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రత్యేక ఆధార్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకుకోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఎస్ఎన్ఆర్ ఏజెన్సీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక ఆధార్ క్యాంపును పరిశీలించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గంగుల నరేశం మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ అన్ని పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఈ ప్రత్యేక ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకొని, కొత్త ఆధార్ కార్డులు తీయడం, ఆధార్ కార్డులో పుట్టినతేది,పేరు,అడ్రస్ మార్పులు చేర్పులు చేయడం ,ఆధార్ నెంబర్ కు ఫోన్ నెంబర్ లింక్ చేయడం, కళ్ళు,వేలిముద్రలు మార్చడం మండలంలోని అన్ని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు బయోమెట్రిక్ అప్డేట్ ,ఆధార్ కార్డు లేని విద్యార్థులకు కొత్త ఆధార్ కార్డు తీయుటకు ఇది ఒక మంచి అవకాశం అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు ,తల్లి దండ్రులు ఉపాధ్యాయులు ఈ ప్రత్యేక క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి.గంగాధర్, ఆపరేటర్ బెక్కం శేఖర్, సి.ఆర్.పి లు పి.గంగాధర్, జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జలపతి రెడ్డి కుమారుని వివాహానికి హాజరైన బిజెపి నాయకులు

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి అన్నాడి జలపతి రెడ్డి కుమారుడు శ్రావణ్ రెడ్డి స్వాతి రెడ్డి వివాహ వేడుకకు బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, వేములవాడ కో కన్వీనర్ దశరథం రెడ్డి లు హాజరై నూతన వధూవరులను హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కొట్టే మురళీకృష్ణ, కరీంనగర్ 57వ డివిజన్ కార్పొరేటర్ బండ రమణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి జిల్లా కార్యదర్శి నంద్యాడపు వెంకటేష్ మేడిపల్లి, భీమారం మండల అధ్యక్షులు చిట్యాల సురేష్, శివకుమార్, మేడిపల్లి మాజీ మండల అధ్యక్షులు ముంజ శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు ఎస్ ఎన్ రెడ్డి, జగన్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, వంతడుపుల సుధాకర్, రమేష్, శేఖర్, కొంపల్లి రాజేందర్, సిరిసిల్ల వంశీ, తిరుపతి రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా దరఖాస్తు అందజేసిన జువ్వాడి నర్సింగరావు







**కోరుట్ల, ప్రభాతవార్త :** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ జిల్లాల్లో జరుగుతున్న జిల్లా నూతన కమిటీ అధ్యక్షులు దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా అవకాశం ఇవ్వాలని కోరుతూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పరిశీలకులు మాజీ పార్లమెంటు సభ్యులు, జగిత్యాల జిల్లా ఇంచార్జ్ డాక్టర్ జై కుమార్ కు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు శుక్రవారం సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లతో పాటు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పరిశీలకులు పక్రుద్దీన్ రామ్ కేతువురి వెంకటేష్, ఎంఎ బాసిత్ నియోజకవర్గంలోని సుమారు 800 మంది నాయకులు కార్యకర్తలతో దరఖాస్తును అందజేశారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న జిల్లా నూతన అధ్యక్షుల ఎన్నికల్లో భాగంగా జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా తనకు అవకాశం ఇవ్వాలని కోరుతూ శుక్రవారం జగిత్యాల లో జరిగిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో దరఖాస్తులు అందజేసినట్లు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పరిశీలకులు మాజీ పార్లమెంట్ సభ్యులు, డాక్టర్ జై కుమార్, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, ప్రభుత్వ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లకు పూల బొకేలు అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం ఉమ్మడి మేడిపల్లి బంద్‌కు పిలుపు

**భీమారం/ మేడిపల్లి, ప్రభాతవార్త :**



42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం జరుగుతున్న పోరాటంలో భాగంగా ఉమ్మడి మేడిపల్లి, భీమారం మండలంలోని మండలంలోని బీసీ కుల సంఘాల నాయకులు శుక్రవారం భీమేశ్వర ఆలయ ఆవరణలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, బీసీల ఆవేదనను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేయాలనే లక్ష్యంతో శనివారం రాష్ట్ర స్థాయిలో జరిగే బీసీ బంద్ను భీమారం మండలం లో పూర్తిగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. న్యాయబద్ధమైన తమ డిమాండ్‌ను సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని, బంద్ కార్యక్రమంలో మండలంలోని అన్ని బీసీ కుల సంఘాల పెద్దలు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటిచెప్పాలని వారు కోరారు. ఈ బంద్ ద్వారా ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచాలని బీసీ సంఘాలు నిర్ణయించాయి.

## బిసి బంద్ కు ప్రజా ఫ్రంట్ మద్దతు

**వీణవంక, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసి లకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని, శాసన సభ లో ఏకగ్రీవ తీర్మానించి, చట్టంగా జీవో 9 గా విడుదల చేసింది. గత రెండు రోజుల క్రితం సుప్రీం కోర్టు రిజర్వేషన్ 50 శాతం మించకూడదని ప్రకటించింది. దాన్ని బిసి సంఘాలు వ్యతిరేకిస్తూ, బిసి రిజర్వేషన్ ను అమలు చేయాలని బిసి సంఘాలు నేడు చేపట్టిన బంద్ కు తెలంగాణ ప్రజా ఫ్రంట్ సంపూర్ణ మద్దతు తెలిపినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. అంజి శుక్రవారం తెలిపారు.




## గురుకుల కళాశాలను సందర్శించిఅడిషనల్ కలెక్టర్ రాజగౌడ్

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మండలంలోని గురుకుల పాఠశాలను అడిషనల్ కలెక్టర్ రాజగౌడ్ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల కు అందిస్తున్న భోజనం, వసతుల గురించి అడిగి తెలుసు కున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను పరిశీలించి, లబ్ధిరారులను నిర్మాణం త్వరగా పూర్తిచేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఎంపీడీఓ సుస్మ. ఎంపీవో నీరజ, ప్రిన్సిపాల్, పంచాయితీ కార్యదర్శి అజయ్, ఆపరేటర్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## 23 న కొండగట్టులో పోగుచేసిన తలనీలలకు టెండర్

**మల్యాల, ప్రభాతవార్త**

జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తులు మొక్కుబడిగా సమర్పించిన దేవస్థానం ఆధ్వర్యంలో పోగుచేసిన తలనీలాల కుటెండర్లను నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు, దేవస్థానం ఆధ్వర్యంలో ఉన్నది ఉన్నట్టుగా పోగుచేసిన తల నీలాలను ఈనెల 23న ఈ టెండర్, సీలు టెండర్ క ్న బహిరంగ వేలం జరుపుతున్నట్లు వివరించారు, 2023 ఏప్రిల్ 12 నుండి జూలై 31 వరకు,2024 ఆగస్టు 1 నుండి 2025 ఫిబ్రవరి 28 వరకు పోగుచేసిన తలా నీలాలను ఉన్నది ఉన్నట్టుగా పొందుటకు గాను ఈ టెండర్లను నిర్వహిస్తున్నట్లు ఈవో తెలిపారు, టెండర్లను 23న మధ్యాహ్నం మూడు గంటలకు కొండగట్టు లోని శ్రీ ఆంజనేయ స్వామి ఆల్నయ కార్య నిర్వహణ అధికారి కార్యాలయంలో నిర్వహించబడుతుందని తెలిపారు,

## బైక్ ర్యాలీ నిర్వహించిన బిసి జేఏసి నాయకులు

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త:** రాష్ట్రవ్యాప్తంగా బిసి జేఏసి ఆధ్వర్యంలో జరిగే బందులో భాగంగా జమ్మికుంట పట్టణంలో ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు వ్యాపార, వాణిజ్య సంస్థలు, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా, సంపూర్ణంగా బంద్ నిర్వహించాలని జమ్మికుంట బిసి జేఏసి నాయకులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వీణవంక రోడ్డులోని ఫన్ రూరల్ పోలీస్ స్టేషన్ నుండి మోత్కులగూడెం చౌరస్తా వరకు సుమారు 100 బైకులతో ర్యాలీ నిర్వహించారు. బిసి ల ఐక్యత వర్ధిల్లాలని, 42 శాతం రిజర్వేషన్లు సాధించాలని నినాదాలు చేశారు. అనంతరం బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దబ్బేట రవీందర్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి టంగుటూరి రాజ్ కుమార్, మండల అధ్యక్షుడు ఏబూసి శ్రీనివాస్, ఆకుల రాజేందర్, కొలకాని రాజులు మాట్లాడుతూ... స్వచ్ఛందంగా అన్ని వ్యాపార వాణిజ్య సంస్థలు బంద్ పాటించి బిసి లకు సంఘీభావం తెలపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు ముద్రగడ నవీన్ కుమార్, దాసరి రామ్మూర్తి, ధర్మల శంకర్, బండి ప్రభాకర్, గుడిమల్ల బలరాం, రాంబాబు, మల్లికార్జున్, ఆకుల పోచయ్య, ఆవుల తిరుపతి, రావుల అశోక్, బూరుగుపల్లి నాగరాజు, కొమ్ము నరేష్, కైలాసకోటి గణేష్, చుక్క భాస్కర్, రాజమౌళి, ఏబూసి శ్రీనివాస్, తాళ్లపల్లి కుమారస్వామి, ఏబూసి ఓదెలు, పొనగంటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ బంద్ కు సంపూర్ణ మద్దతు

ఎమ్మెల్యే విజయరామరావు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ ఈనెల 18న బీసీ సంఘాలు తలపెట్టిన రాష్ట్రవ్యాప్త బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామరావు ఉన్నారు శుక్రవారం మండలం లోని పెగడపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూబీసి లకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అవకాశాలు పెరగాలని బీసీ కుల గణన నిర్వహించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ నినాదంగా పెట్టుకుందని చెప్పారు. 18న జరిగే బందులో పెద్దపెల్లి



నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గజనవేన సదయ్య ఓదెల మల్లికార్జున స్వామి డైరెక్టర్లు,మార్కెట్ డైరెక్టర్లులు,ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూలపల్లిలో ఉచితంగా నిర్మించిన టాయిలెట్స్ ప్రారంభం

జూలపల్లి,ప్రభాతవార్త:

రాష్ట్రవ్యాప్తంగా గాయత్రి గుప్తా నేతృత్వంలోని దాస్ సేవా సమితి ఆధ్వర్యంలో చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలు అభినందనీయమని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ కుమార్ అన్నారు.జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాస్ సేవా సమితి ఆధ్వర్యంలో ఆరు లక్షల రూపాయల బడ్జెట్‌తో ఉచితంగా నిర్మించిన టాయిలెట్స్ ని జూలపల్లి ఎంఈఓ సరస్వతితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా అమరగాని ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులు చదువుకుంటున్నారని వారికి మరిన్ని సౌకర్యాలు కల్పిస్తే ఉన్నతమైన ఫలితాలు సాధిస్తారని అన్నారు.విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలనే సదుద్దేశంతో మాడ్రన్ టాయిలెట్స్ ని నిర్మించిన దాస్ సేవా సమితి నిర్వాహకులు గాయత్రి గుప్తా కి జూలపల్లి మండల ప్రజల పక్షాన



ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు.ఇలాంటి దాతలను స్ఫూర్తిగా తీసుకొని పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు స్పందించి ప్రభుత్వ పాఠశాలల్లో సేవా కార్యక్రమాలు చేపడితే విద్యార్థులు సమాజం బాగుపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల విద్యాధికారి సరస్వతి,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విశ్వప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఎన్జీవో ప్రతినిధులు కోదాడ రవి,సందీప్, కల్లేపల్లి అంజి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడిని ఖండిస్తూ తహసిల్దార్‌కు వినతి

ఓదెల, ప్రభాత వార్త:



సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ మీద దాడిని తీవ్రంగా ఖండిస్తూ శుక్రవారం తహసిల్దార్ ధీరజ్ కుమార్ కు వినతి పత్రం అందేసినారు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చీఫ్ జస్టిస్ గవాయ్ పై దాడి చేసిన రాకేష్ కిషోర్‌పై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని సామాజిక ఉద్యమకారులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ 7న సుప్రీం కోర్టులో బెంచ్‌పై విచారణ జరుగుతున్న సమయంలో న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై షూస్ విసిరి దాడి చేసిన ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహాన్ని కలిగించింది ఈ దాడి ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ విలువలపై దాడి చేసినట్లే అని వారు అన్నారు దళిత వర్గానికి చెందిన గవాయ్ సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌గా ఉండటం కొంతమంది ఆధిపత్యం చలించే వారికి అసహనంగా మారిందని అదే కారణంగా ఈ ఘటన జరిగిందని దాడి వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలని ఇందుకోసం ప్రజాస్వామిక దృక్పథం కలిగిన రిటైర్డు జడ్జీలతో విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# పాత్రికేయుని కుటుంబానికి ఆర్థిక సహాయం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



వార్తతోపాటు ఇతర పత్రికల్లో సుదీర్ఘకాలం పాటు పాత్రికేయు నిగా పని చేసి ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన సురేంద్ర పాల్ కుటుంబానికి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఐఎన్టి యుసి కేంద్ర కమిటీ కార్యదర్శి గద్దం తిరుపతి యాదవ్ రూ.5వేల ఆర్థిక సహాయం శుక్రవారం అందజేశారు. ముందుగా కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట పలువురు నాయకులున్నారు.

# జాతీయస్థాయి క్యాట్ ఒలంపియాడ్‌లో శ్రీ చైతన్య విద్యార్థులు

జగిత్యాల టౌన్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణం లోని స్థానిక కృష్ణానగర్‌లోని శ్రీ చైతన్య విద్యార్థులు క్యాట్ ఒలంపియాడ్ లో ఉత్తమ ప్రతిభ కనపరిచారని పాఠశాల ప్రిన్సిపాల్ సచిన్ తెలిపారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ ఒలంపియాడ్ మొదటి లెవెల్ లో శ్రీ చైతన్య విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని అన్నారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీయడానికి ఇటువంటి టాలెంట్ పరీక్షలు ఎంతగానో ఉపయోగ పడతాయని స్పష్టం చేశారు. అకాడమిక్ డీన్ బిడారి శ్రీనివాస్ మాట్లాడుతూ క్యాట్ ఒలంపియాడ్ ఫస్ట్ లెవెల్ లో అర్హత సాధించిన 61 మంది విద్యార్థులు నవంబర్ 9న నిర్వహించే రెండవ లెవెల్ కి హాజరవుతారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య, ఏజీఎం రాజు,కో ఆర్డినేటర్ పల్లె ప్రవీణ్ ఐపిఎల్ ఇంచార్జ్ కిరణ్, ఒలంపియాడ్ ఇం. జ్యోతి , ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉల్లంఘనల పై కొరడా ఝులిపించడమే

పెండింగ్ చలాన్ల వసూళ్లకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మోటార్ వెహికల్ యాక్ట్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం మోపుతామని సిపి గౌస్ ఆలం పేర్కొన్నారు. మోటారు వాహనాల చట్టం నిబంధనల అమలును కఠినతరం చేయాలని ఆదేశిస్తూ, పెండింగ్‌లో ఉన్న చలాన్ల వసూలుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.ఇప్పటికే కమిషనరేట్ వ్యాప్తంగా గుర్తించబడిన 301 మంది ఉల్లంఘనదారులు వారి జరిమానాలు 64, 39, 715 రూపాయలు ఉందని గుర్తించడం జరిగిం దన్నారు.వీరిలో 100 అంతకంటే ఎక్కువగా పెండింగ్ చలాన్లు కలిగిన వాహనాలు 60గా గుర్తించగా వాటి జరిమానా మొత్తం 21,83, 875 రూపాయలు అని,50 నుండి 100 వరకు పెండింగ్ చలాన్లు కలిగిన వాహనాలు 241గా గుర్తించగా వాటి జరిమానా మొత్తం42,55,840 రూపాయలు ఉందన్నారు.

# బీసీ బంద్‌ను విజయవంతం చేద్దాం

టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జేఏ సి 18 శనివారం రోజున తలపెట్టిన తెలంగాణ బంద్ జగిత్యాల జిల్లా లో జయ ప్రదం చేయాలని టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్ పిలుపు నిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రం లో టీ బీ సీ జేఏ సి జిల్లా శాఖ ఆధ్వర్యంలో బీసీ బంద్ సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెట్టి రాజ్యాంగ సవరణ తో బీసీ బిల్లు కు చట్ట బద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.ఎస్ ఎల్ పి పై సుప్రీం కోర్టు తాజా నిర్ణయం దురదృష్టకరమన్నారు. ఈ బంద్ లో బీసీ లు పార్టీలకతీ తంగా పాల్గొని బీసీ ల సత్తా ఏమిటో చూపించాలన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి బండారి విజయ్, మహిళా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి, జిల్లా అధ్యక్షులు కొండా లక్ష్మణ్, కార్యదర్శి ములస్తం శివప్రసాద్, ఉపాధ్యక్షులు వెల్ ముల ప్రకాష్ రావు,విద్యార్థి జేఏ సీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ధోనూరి భూమాచారి, లీగల్ సెల్ అధ్యక్షులు కే. రగు నందన్, మీడియా కన్వీనర్ గంగాధర్,జిల్లా, డివిజన్, మండల, శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ బంద్ విజయవంతం చేయండి

జగిత్యాల టౌన్ ప్రభాతవార్త:



బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త బంద్ (బంద్ పర్ జస్టిస్) కు జగిత్యాల జిల్లా విద్యార్థి సంఘాల జేఏసీ మద్దతు తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో న్యాయ విద్యార్థుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కూర్మాచలం ఉమా మహేష్ మాట్లాడుతూ.... స్థానిక సంస్థల ఎన్నికల్లో బీ.సీ లకు న్యాయమైన వాటా దక్కేలా చూడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. 42 రిజర్వేషన్ ల సాధనకై బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన బంద్ లో అన్ని వర్గాలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వాలు మారిన బీసీ ల బతుకులు మారటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బంద్ కు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జాజాల రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎండి అక్రమాలిక్ , బుగ్గారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యకుడు సిగిరి అంజిత్ కుమార్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీ కొన్న లారీ

గంగాధర,ప్రభాత వార్త: గంగాధర



మండలం గర్షకుర్తి గ్రామంలో శుక్రవారంశ్రీ రాధా రాణి రోడ్ లైన్స్ ట్రాన్స్ పోర్ట్స్ సంస్థకు చెందిన హర్యానా రాష్ట్రానికి చెందిన పెద్ద కంటైనర్ దారి తెలియక అదుపు తప్పి ఆచంపల్లి నుండి ఘర్షకుర్తి వైపు వస్తూ రోడ్ పైన ఉన్న కరెంట్ వైర్స్ ను తెంపుకుంటు వెళ్లి కల్వకోట సత్యనారాయణ ఇంటి గోడను బలంగా ఢీకొంది.దానితో గోడ పూర్తిగా ధ్వంసం అయ్యినది పక్కనే ఉన్న విద్యుత్ స్తంభంను కూడా ఢీ కొట్టడంతో స్తంభం పూర్తిగా విరిగిపడినది . విద్యుత్ స్తంభం, వైర్లు ధ్వంసమై భారీ నష్టం జరిగింది. లారీ ముందు భాగం తీవ్రంగా దెబ్బతింది. ప్రమాద సమయంలో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.డ్రైవర్ వివరాలు తెల్సుకోగా అతని పేరు సబీర్ గా తెలిసింది డ్రైవర్‌ను బయటకు తీసి సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. విద్యుత్ స్తంభం విరిగిపోవడంతో అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ప్రమాద స్థలాన్ని పరిశీలించిన గంగాధర ఎస్ ఐ వంశీకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు.



**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, తహసిల్దార్ వరప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతు రైతులు ప్రభుత్వం ఇచ్చే గిట్టుబాటు ధరను పొందుకోవాలని సూచించారు. దళారులకు అమ్మి మోసపోవద్దని ఇతవు పలికారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బద్దం గోపి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఏలాల వెంకటరెడ్డి, గూడ శ్రీకాంత్, దూదిగాం గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసిన లింగారెడ్డి

మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :



ఏఐసీసీ ఆదేశాల మేరకు తెలంగాణ జిల్లాల్లో జిల్లా అధ్యక్ష పదవి ఎన్నిక కొరకు ఏఐసిసి పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే మాజీ ఎంపీ జయరాజన్ ను జగిత్యాల జిల్లాకు కేటాయించగా శుక్రవారం జగిత్యాల పట్టణంలో ఏబి కన్వెన్షన్ హాల్లో ఏఐసిసి పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే మాజీ ఎంపీ జయరాజన్ జిల్లా అభ్యర్థులుగా దరఖాస్తు పత్రాలకు స్వీకరించి వారితో ఏకాంతంగా మాట్లాడి దరఖాస్తులు స్వీకరించినారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా అధ్యక్ష పదవికి మాజీ సర్పంచ్ ప్రముఖ న్యాయవాది కొమిరెడ్డి లింగారెడ్డి దరఖాస్తు చేయడం జరిగింది.ఆయన వెంట గంగోని బాలయ్య,రేంజర్ల అజయ్ కుమార్, పుప్పాల బన్నీ, మధు నాయక్,మల్లేష్ యాదవ్, జనార్ధన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం నియోజకవర్గ అధ్యక్షులుగా అంజయ్య.

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త:



కోరుట్ల నియోజకవర్గ ముదిరాజ్ సంఘం అధ్యక్షుని గా చొప్పరి అంజయ్య ఏకగ్రీవంగా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోమల చంద్రమోళి నియోజకవర్గ అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. కోరుట్ల నియోజక వర్గం లోని మెట్పల్లి పట్టణంలో ముదిరాజుల అందరూ సమావేశమై ముదిరాజుల సమస్య లపై వారు పడుతున్న ఇబ్బందుల పై చర్చించారు. అలాగే ఈ సమావేశానికి ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోమల చంద్రమోళి నియోజకవర్గ అధ్యక్షునిగా చొప్పరి అంజయ్య ను నియమించి నియామక పత్రాన్ని అందజేశారు. అధ్యక్షులుగా ఎన్నికైన చొప్పరి అంజయ్య మాట్లాడుతూ... నా నియమకానికి సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు కోమల చంద్రమోళి కి కార్యవర్గ సభ్యునికి ధన్యవాదాలు తెలిపారు. ఎలాంటి సమస్య అయినా నా దృష్టికి తీసుకొస్తే తక్షణమే సమస్యను పరిష్కరించి సంఘ సభ్యులతో ముందుకు సాగుతుందని తెలిపారు. శుక్రవారం అధ్యక్షులతోపాటు నియోజకవర్గ కమిటీని ప్రకటించడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ అన్నమనేని ఆనంద్ బాబు న్యాయ సలహాదారులుగా వెలుముల రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా తోకల సత్యనారాయణ, ఉరుమడ్ల శ్రీనివాస్,అరగంటైజింగ్ సెక్రటరీగా ఉపాధ్యక్షులుగా జక్కం బాపులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## హుజురాబాద్ కోర్టులో సిపిఆర్ పై అవగాహన

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:




హుజురాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలోని కోర్టు సముదాయంలో సిపిఆర్ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి పి.బి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలని, సిపిఆర్ వల్ల ఒక ప్రాణాన్ని కాపాడవచ్చని అన్నారు. ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి పద్మ సాయి శ్రీ మాట్లాడుతూ... ప్రజల్లో ప్రాణ రక్షణ పట్ల అవగాహన పెంచడం ఎంతో అవసరమని, సిపిఆర్ పట్ల ప్రతి వారికి అవగాహన కలిగి ఉండేలా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కృషి చేయాలని అన్నారు. అనంతరం హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చందు మాట్లాడుతూ... సిపిఆర్ విధానం ఒక ప్రాణాన్ని కాపాడుతుందని, ప్రజల్లో ప్రతి ఒక్కరికి అవగాహన పెంపొందించే ఉద్దేశంతో ప్రభుత్వం సిపిఆర్ వారోత్స వాలలో ఏర్పాటు చేసిందన్నారు. ఇందులో భాగంగా ప్రతి ప్రాంతంలో అవగాహన సదస్సులు నిర్వహించి వైద్యుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. హృదయ ఆరోగ్య సమస్యల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ జరీనా, డాక్టర్ తులసీదాస్, ఆరోగ్య బోధకుడు పంజాల ప్రతాప్ గౌడ్, హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యతిపతి అరుణ్ కుమార్, జనరల్ సెక్రటరి అధ్వ, ఏరోళ్ల రమేష్, వైస్ ప్రెసిడెంట్ అధ్వ, నూతల శ్రీనివాస్, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్టుదలే విజయం వైపు నడిపిస్తాయి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

విద్యార్థులు తాము చదువును మొక్కుబడిగా కాకుండా పట్టుదలతో శ్రమించి చదివితే విజయం వైపు మనలను నడిపిస్తాయని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు పిల్లల కేరింతల మధ్య ఉత్సాహంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్, మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, కళాశాల ప్రిన్సిపాల్ వి. ఆంజనేయ రావు, జీజెఎల్ఏ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ... జీవితంలో రియల్ హీరోకు రీల్ హీరోకు తేడాను తెలుసుకోవాలని, జీవితంలో ప్రతి వ్యక్తికి కష్టాలు వస్తాయని, వాటికి కృంగిపోతే భవిష్యత్తు అంధకారమేనని అన్నారు. ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకితభావంతో కష్టపడితే మనకు ఎదురు ఉండదని ఆయన అన్నారు. ముఖ్య అతిథి టౌన్ సిఐ కరుణాకర్ మాట్లాడుతూ... విద్యార్థులు ఏదైనా ధైర్యంతో ముందు అడుగు వేసినట్లయితే గమ్యాన్ని చేరవచ్చని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరడం అనేది విద్యార్థులకు అదృష్టంగా భావించాలన్నారు. ప్రిన్సిపల్ వి. ఆంజనేయ రావు మాట్లాడుతూ... గతంలో కంటె ప్రస్తుతం ప్రభుత్వ కళాశాలలో ఉచితంగా పుస్తకాలు అందిస్తూ అనేక సదుపాయాలు కల్పించడం జరిగిందని, దీంతో ప్రభుత్వ కళాశాలలో గణనీయంగా విద్యార్థుల సంఖ్య పెరిగిందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సుగుణ, రాజశేఖర్, విజేందర్ రెడ్డి, తులసీదాస్, మురళీమోహన్, వెంకట రమణ, వాసుదేవరావు, వనమాల, మల్లారెడ్డి, ప్రసాద్, సుహాసిని, రాజమణి తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష ఎన్నికల్లో భాగంగా జగిత్యాల జిల్లా అధ్యక్ష ఎన్నిక బరిలో మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు తనయుడు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ జిల్లా అధ్యక్ష పదవికి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. తన నామినేషన్ పత్రాలను ఏఐసీసీ జగిత్యాల జిల్లా ఇన్చార్జి జయరాజ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కొమిరెడ్డి విజయ ఆజాద్ మాట్లా డుతూ జిల్లా మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి తాటిపత్రి జీవన్ రెడ్డిల సమక్షంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## నేడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :

మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో స్థానిక మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో శనివారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు ఏఎంసి కార్యదర్శి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి రైతులు అడ్తి వ్యాపారులు హాజరుకావాలని కోరారు

## బీసీ రిజర్వేషన్ల సాధనకై నేటి బంద్ కు సహకరించాలి

రాజకీయ అఖిలపక్ష కమిటీ నాయకులు



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** బీసీలకు రిజర్వేషన్లు 42 శాతం కల్పించాలని కోరుతూ నేటి బంద్ కు మెట్ పల్లి వ్యాపార, వాణిజ్య వర్గాలు, విద్యా సంస్థలు సహకరించాలని రాజకీయ అఖిలపక్ష కమిటీ నాయకులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పట్టణంలో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ ఎస్, సీపిఐ, బీసీ జేఏసీ నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లపై నిర్వహిస్తున్న రాష్ట్ర బంద్ కు వ్యాపార వర్గాలు, వాణిజ్య వర్గాలు, హోటళ్ళు, విద్యాసంస్థలు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు, ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులు స్వచ్ఛంద బంద్ కు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు పుప్పాల లింబాద్రి, బొడ్డ రమేష్, తోగేటి అంజయ్య, బొమ్మెల శంకర్, ఆకుల ప్రవీణ్, మొరపు జలంధర్, ఆకుల శ్రీనివాస్, సంగు గంగాధర్, బొడ్డ అంజయ్య, ఆకుల సంజీవ్, సిపిఐ నాయకులు, బిసి కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా దరఖాస్తు అందజేసిన జువ్వాడి



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ జిల్లాల్లో జరుగుతున్న జిల్లా నూతన కమిటీ అధ్యక్షుల ఎన్నిక కోసం దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా అవకాశం ఇవ్వాలని కోరుతూ.. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పరిశీలకులు,మాజీ పార్లమెంటు సభ్యులు జగిత్యాల జిల్లా ఇంచార్జ్ డాక్టర్ జై కుమార్ కు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు శుక్రవారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లతో కలిసి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పరిశీలకులకు పక్రుద్దీన్ రామ్, కేతువురి వెంకటేష్,ఎంఏ బాసిత్ లకు కార్యకర్తలతో కలిసి జిల్లా కేంద్రంలో దరఖాస్తును అందజేశారు.ఈసందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ..అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న జిల్లా నూతన అధ్యక్షుల ఎన్నికల్లో భాగంగా,జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా తనకు అవకాశం ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు అందజేసినట్లు తెలిపారు. అనంతరం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పరిశీలకులు మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ జై కుమార్,సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మాజీ మంత్రి జీవన్ రెడ్డి,ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లకు పూల బొకేలు అందజేసి, శాలువాతో నర్సింగరావు సన్మానించారు. ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోలింగ్ వ్యవస్థను మరింత పటిష్ట పరచాలి

శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



:పెట్రోలింగ్ వ్యవస్థను మరింత పటిష్టంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో వి పి వో వ్యవస్థ కలిగి ఉండాలని అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ నేర విచారణ మరింత సమర్థవంతంగా చేయడంతో పాటు పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, వాటిని సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా పని చేయాలని అన్నారు .దొంగతనాల నివారణకు రాత్రిపూట పెట్రోలింగ్ వ్యవస్థను, నిఘా వ్యవస్థను,దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ఒక స్పెషల్ టీం ను నియమించి వాటి నివారణకు కృషి చేసే విధంగా అధికారులు చర్యలు అన్నారు .ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాలని , బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాల పై నిఘా ఉంచాలని వారి పై కేస్ లు నమోదు చేయాలని అన్నారు.ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు. స్టేషన్ల పరిధిలోని రౌడీ,హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని , ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు . జిల్లాల, రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు. అక్రమ కార్యకలాపాలు అయిన గుట్కా, ఇసుక అక్రమ రవాణా, పేకాట,గుడుంబా, శిదీళీ రైస్, వాటి పై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్ట్ చేయాలన్నారు . న్యాయం వైపు పని చేస్తూ బాధితులకు అండగా నిలిచి న్యాయం చేయడం ద్వారా ప్రజలలో పోలీస్ శాఖ పట్ల మరింత నమ్మకం, గౌరవం పెంపొందించేలా పని చేయాలన్నారు. వి పి ఓ లు ప్రతి గ్రామని సందర్శించి గ్రామస్థులతో సమావేశాలు నిర్వహించి యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గంలో నడిచేటట్లు వారికి అవగాహన కల్పిచాలన్నారు.ఈ సమావేశంలో సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సి.ఐ లు మొగిలి, శ్రీనివాస్, నాగేశ్వరరావు, ఎస్.ఐ లు,సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ బంద్ కు ప్రజలందరూ సహకరించాలి




సిరిసిల్ల టౌన్, ప్రభాత వార్త :

బీసీ సంఘాల 42 శాతం రిజర్వేషన్ రాజకీయంగా ఇవ్వాలని ఈనెల 18న నిర్వహించే తెలంగాణ బంద్ కు జిల్లా కాంగ్రెస్ పక్షాన మద్దతు ఇవ్వడం జరుగుతుందని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ఇచ్చిన మాట కోసం బీసీలకు 42 శాతం విద్యా ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్ కోసం కృషి చేశామన్నారు.అసెంబ్లీలో బిల్లులను పాస్ చేసుకుని కేంద్రానికి పంపడం జరిగిందన్నారు.కాంగ్రెస్ కృత నిశ్చయంతో ముందుకు పోతున్న తరుణంలో హై కోర్ట్ స్టే రావడం జరిగింది తెలిపారు. ప్రజలను మేల్కొలిపే విధంగా బీసీ సంఘాలు ఇచ్చిన తెలంగాణ బంద్ కు కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు సంఘీభావం తెలిపారన్నారు. బంద్ కు అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందగా సహకరించాలి కోరారు. కోర్టులో న్యాయపరంగా కొట్లాడుతాం , న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరుపుతున్నామని, మాకు పూర్తి ఆశాభావం ఉందని పేర్కొన్నారు.బిజెపి నాయకులు కేంద్ర ప్రభుత్వం వద్దకు బిల్లులు వెళితే 8 మంది ఎంపీలు ఎమ్మెల్యేలు ఎందుకు ఒప్పించడం లేదని ప్రశ్నించారు. కోర్టులో సవాలు చేసిన జీఓ 9 జీవోను సవాల్ చేశారు కానీ చట్టాన్ని కాదన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం చిత్త శుద్ధి తో మేం ముందుకు పోతున్నామని, బిజెపి నాయకులు మద్దతు తెలిపారు అన్నారు. ఈనెల 18న జరిగే బంద్ లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు సంగీతం శ్రీనివాస్, గోనె ఎల్లప్ప, బిసి సంఘ నాయకులు పర్ష హనుమాన్లు, బొప్ప దేవయ్య, సూర దేవరాజ్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.




## బీసీ బంద్ కు ప్రజలు సహకరించాలి



తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మార్కండేయ భవన్ లో వివిధ రాజకీయ పార్టీల కుల సంఘాల,బీసీ సంఘాల ప్రతినిధులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ మేరకు తెలంగాణ జేఏసీ పిలుపు మేరకు రేపు జరిగే బందును అన్ని వర్గాల ప్రజలు వివిధ రాజకీయ పార్టీల,కుల సంఘాల,బీ సి సంఘాల,కార్మిక సంఘాల నేతలు సహకరించాలని బీసీ నేతలు కోరారు.దేశంలో రాష్ట్రంలో సగానికి పైగా ఉన్న బీసీలకు 42!! విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో తెస్తే ఉన్నత వర్గాల్లో కొందరు, బీసీ వ్యతిరేకులు కోర్టులో పిటిషన్ వేసి నిలుపుదల చేశారు. పిటిషన్ వేసిన వారికి తగిన గుణపాఠం చెప్తామని నేతలంతా ముక్తకంఠంతో హెచ్చరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి తర్వాతనే ఎన్నికలకు పోవాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గజబింకార్ రాజన్న,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మచ్చ శ్రీనివాస్,బిజెపి నాయకులు గుగ్గిళ్ళ ఆంజనేయులు,బీసీ సంఘం నాయకులు కట్ట రవి,తంగళ్ళపల్లి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రాపెల్లి ఆనందం,ఎగుర్ల ప్రశాంత్,నేరెళ్ల అనిల్,రంగు ప్రసాదు,గుర్రం తిరుపతి,గాధ సత్తయ్య, వెంగళ రమేష్,పలువురు జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## మాజీ ఎమ్మెల్యే రసమయి దిష్టి బొమ్మ దహనం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త




మండల కేంద్రంలో మాజీ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ దిష్టి బొమ్మను మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం దహనం చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణపై మరియు ఆయన కుటుంబ సభ్యులపై మాజీ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ అభ్యంతరకరమైన, దురుసుగా మాట్లాడిన తీరును సభ్య సమాజం ఖండిస్తుందన్నారు.సోషల్ మీడియాలో ఇలాంటి బూతు పురాణం మాట్లాడటం సిగ్గు చేటు అన్నారు.ఇలాంటి వి పునరావృతం అయితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణకి వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అనంతరం బెజ్జంకి మండలం గుండారంలో ఉన్న రసమయి ఫామ్ హౌస్ ను ముట్టడించే ప్రయత్నం చేయగా బెజ్జంకి పోలీసులు అరెస్ట్ చేసి నాయకులను ఠాణాకు తరలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత రైతు బజార్ తొలగింపు రోడ్డున పడ్డ కూరగాయల వ్యాపారులు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండల కేంద్రములోని బస్ స్టాండ్ ఆవరణలో నిర్మించిన పాత రైతు బజార్ ను రాత్రికి రాత్రే తొలగించడముతో కూర గాయల చిరు వ్యాపారులు రోడ్డున పడ్డారు.ప్రయాణికుల సౌకర్యార్థం దాదాపు ఇరవై ఏండ్ల క్రితం బస్ షెల్టర్ గా నిర్మించారు.అనంతరం కొద్ది కాలం క్రితం పక్కనే నూతన బస్ స్టాండ్ నిర్మాణం కావడము జరిగింది. అధికారుల అనుమతితో అప్పటి నుండి రైతు బజార్ గా కూరగాయల వ్యాపారులు అమ్ముకుంటూ తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారు.రద్దీ పెరగడముతో నూతన వార సంతను తహసీల్దార్ కార్యాలయ సమీపములో అప్పటి ప్రభుత్వం నిర్మించిందిస.కూర గాయలు అమ్ముతున్న 20 మంది వ్యాపారాలు తమ ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు.బస్ స్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు మరుగుదొడ్లు, మూత్ర శాలలు లేక ఇబ్బంది పడుతుండటముతో పాత రైతు బజార్ ను తొలగించామని అధికారులు చెబుతున్నారు.త్వరలోనే ప్రయాణికుల సౌఖర్యం కోసం సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం చెప్పడతామని అధికారులు సిద్ధంగా ఉన్న చాలా మంది ఆయా పార్టీల నాయకులు, ప్రయాణికులు వ్యతిరే ఖిస్తున్నారు.మూత్ర శాలలు నిర్మించే పక్కకు తెలంగాణ తల్లి,చాకలి ఐలమ్మ విగ్రహాలు ఉన్నాయని, ప్రయాణికుల సౌఖర్యం కోసం ఖాళీగా ఉన్న ప్రదేశములో ఒక మూలన నిర్మించాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.మూత్ర శాలలు నడి మధ్యలో నిర్మించడం సబబు కాదని నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నిరక్షరాస్య వయోజన మహిళలకు అక్ష్యరాస్యతపై అవగాహన కల్పించాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



జిల్లాలోని నిరక్షరాస్య వయోజన మహిళలకు అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని కలెక్టర్ హరిత ఆదేశించారు. అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ (ఉల్లాస్)పై జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, విద్యాశాఖ, మెప్మా శాఖ అధికారులతో శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. నిరక్షరాస్య వయోజన మహిళలకు ఫౌండేషనల్ లిటరసీ, బేసిక్ ఎడ్యుకేషన్ తదితర అంశాలపై అవగాహన అందించడం కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. వయోజనుల కోసం అక్షర వికాసం, వాలంటీర్ల కోసం మార్గదర్శిని పుస్తకాలు ప్రభుత్వం జిల్లాకు పంపిణీ చేసిందని తెలిపారు. అక్షర వికాసం పుస్తకాలు ఈ సంవత్సరం జిల్లాలో 23, 387 మంది వయోజనులను గుర్తించామని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో ప్రభావవంతంగా అమలు చేసేందుకు నిర్దిష్టమైన కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డీఆర్డీఓ శేషాద్రి, అడిషనల్ డిఆర్ డి ఓ శ్రీనివాస్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, వయోజన విద్య శాఖ అధికారి ఆంజనేయులు, అన్ని మండలాల ఎంఈఓలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## తేమ శాతం ఆధారంగా ధాన్యం కొనుగోలు చేయాలి

"సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త : తేమ శాతం ఆధారంగా ధాన్యం కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. ఖరీఫ్ సీజన్2025 26 ధాన్యం సేకరణపై ఐకేపీ సెంటర్ల బాధ్యులకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టర్ హరిత మహిళా సంఘాల బాధ్యులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎక్కువ సంఖ్యలో కేటాయించారని తెలిపారు. తేమ శాతం, నాణ్యత ఆధారంగా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. సరైన తేమ శాతం వచ్చిన రైతుల ధాన్యం సేకరించి, కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే తరలించాలని ఆదేశించారు. గ్రేడ్ ఏ రకానికి రూ. 2389, కామన్ రకానికి రూ. 2369 ధర ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు.. మహిళా సంఘాల బాధ్యులు ధాన్యం పక్కగా కొనుగోలు చేసి, ఆర్థికంగా బలపడాలని పేర్కొన్నారు. ధాన్యం సేకరణ పూర్తి అయిన వెంటనే రైతుల వివరాలు ట్యాబ్ ఎంట్రీ చేయాలని, అన్నదాతల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని సూచించారు డీఆర్డీఓ శేషాద్రి, డీసీఎస్ఓ చంద్ర ప్రకాశ్, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# చీఫ్ జస్టిస్‌పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

## దాడి ఘటనను సుమోటో గా స్వీకరించి నిందితులపై క్రిమినల్ కేసులు బుక్ చేయాలి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై బూటు విసిరి దాడికి పాల్పడ్డ అడ్వకేట్ రాకేష్ కిషోర్ ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని జగిత్యాల రూరల్ మండల్ తహసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం నిరసన ధర్నాను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఎమ్ఎస్పి జిల్లా అధ్యక్షుడు దుమల గంగారం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి దళితుడు కావడం వల్లనే ఈ దాడి జరిగిందని అన్నారు. గవాయ్ స్థానంలో అగ్రకులాలకు చెందిన జడ్జి ఉంటే ఈ దాడి జరిగి ఉండేది కాదని అన్నారు. గవాయిపై జరిగిన దాడితో దళితుల ఆత్మగౌరవం ప్రమాదంలో పడింది అని అన్నారు. దళితులు ఉన్నత స్థానంలో ఉండడాన్ని ఉన్నత వర్గాలకు చెందిన శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయని, ఈ సంఘటన జరిగి పది రోజులు గడుస్తున్న ఇప్పటికీ నేరస్తుడి మీద కేసులు పెట్టకపోవడం, అరెస్ట్ చేయకపోవడం దుర్మార్గమని అన్నారు. ఎన్నో సంఘటనల మీద కేసులు సుమోటోగా తీసుకుంటున్నటువంటి పోలీసు వ్యవస్థ అలాగే న్యాయవ్యవస్థలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద దాడి జరిగితే ఎందుకు సుమోటోగా తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిపై కేసు నమోదు చేయకపోతే ఈదేశంలో



సామాన్యుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందని ప్రశ్నించారు . ఇకనైనా తక్షణమే దాడి చేసిన నిందితుడిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని , వెంటనే కేసు నమోదు చేయాలని అలాగే ఈ సంఘటన వెనుక ఉన్న శక్తులను గుర్తించడానికి సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిజే పై దాడి చేయడం అంటే యావత్తు న్యాయ వ్యవస్థ మీద, భారత రాజ్యాంగం మీద ప్రజాస్వామ్య స్ఫూర్తి మీద దాడి చేయడమేనని, ఇలాంటివి ఈ వ్యవస్థకు అత్యంత ప్రమాదకరమైనదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె అనిల్ జిల్లా కార్యదర్శి సంగేపు ముత్తు, సీనియర్ నాయకులు నక్క సతీష్, నియోజకవర్గ ఇంచార్జి బొల్లరపు దివాకర్ ఉమెన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారం, విద్యార్థులు నవీన్, రాజేష్, పవన్, కల్యాణ్, రాజు, శశి, వంశీ, అనిల్, అరవింద్ పాల్గొన్నారు.

## పదిహేను రోజులైనా అందని మెడికల్ రిపోర్ట్స్

-బ్లడ్, యూరిన్ టెస్ట్ కోసం పడిగాపులు

-జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిపై రోగుల ఆగ్రహం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

మెడికల్ రిపోర్ట్స్ ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారంటూ పేషెంట్లు జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం వివిధ పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి రోగులతో పాటు 15 రోజుల క్రితం పరీక్షలు చేయించుకున్న వారు రిపోర్టుల కోసం వచ్చారు. అయితే రిపోర్టులు ఇంకా రాలేవని సిబ్బంది చెప్పడంతో రోగులు ఆస్పత్రికి సిబ్బంది తీరుపై అసహనం వ్యక్తం చేశారు. మరుసటి రోజు ఇవ్వాల్సిన రిపోర్టులు ఎందుకు ఇవ్వకుండా ఆలస్యం చేస్తున్నారని అడిగితే సమాధానం లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు రోగులు మాట్లాడుతూ రక్త మూత్ర పరీక్షల కై రెండు వారాల క్రితం శాంపిల్స్



ఇచ్చామని వాటికి సంబంధించిన రిపోర్టులు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. రిపోర్ట్స్ ఆధారంగానే మందులు తీసుకోవాల్సి ఉండగా జాప్యం చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఈ విషయమై టీ హబ్ మెడికల్ ల్యాబ్ మేనేజర్ ను సంప్రదించగా తమ వద్దకు వచ్చిన శాంపిల్స్ అన్ని పరీక్షలు చేసి వెంట వెంటనే సంబంధిత ఆసుపత్రులకు పంపిస్తున్నామని తెలిపారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో సిపిఆర్‌పై అవగాహన సదస్సు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:

జిల్లా కేంద్రం ధర్మపురి రోడ్ లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో డిప్యూటీ డి.ఎం.ఎచ్.ఓ. డాక్టర్ ఎన్. శ్రీనివాస ఆధ్వర్యంలో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డి వై. డి.ఎం.ఎచ్.ఓ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎవరైనా హార్ట్ ఎటాక్ తో పడిపోయినప్పుడు సిపిఆర్ పద్ధతి ద్వారా వారిని అంబులెన్స్ లో ఎక్కించే వరకు కాపాడవచ్చు అని, ఈ పద్ధతి ప్రతి ఒక్కరు నేర్చుకుని ప్రాణాలను కాపాడవచ్చునని, మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులకు అవగాహన కలిగిం చారు. ప్లాస్టిక్ తో తయారైన, ఎలక్ట్రానిక్ మనిషి బొమ్మను పడుకోబెట్టి, విద్యార్థినులచే సిపిఆర్ చేయించారు. ఎక్కడైనా ఎప్పుడైనా ప్రమాదం జరిగినప్పుడు తమ వంతు ప్రయత్నం గా అవసరమైన వారికి సహాయం చేసే ప్రక్రియలో భాగంగా సిపిఆర్ చేసి ప్రాణాలను కాపాడ వచ్చని, అలా కాపాడబడ్డ వారికి, ప్రాణదాతగా నిలుస్తారని, సిపిఆర్ ద్వారా ప్రాణాలు కాపాడి, ఆడది అబల కాదు. సబల అని నిరూపించే అవకాశం మీకు దక్కుతుందని, ప్రతి విద్యార్థిని సిపిఆర్ తప్పకుండా నేర్చుకోవాలని, ఆడపిల్లలు తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చు అని పాజిటివ్ దృక్పథంతో, ముందుకు వెళ్లాలని,



విద్యార్థినులకు సూచించారు. సమాజానికి ఎంతో మేలు చేసే ఇలాంటి చక్కని అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసిన జిల్లా వైద్యశాఖ అధికారులకు తవుటు రామచంద్రం, ధన్యవాదాలు తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.ఎచ్.ఓ డాక్టర్. శ్రీనివాస్, డిఆర్ బి. స్రవంతి, తి.సత్యనారాయణ, మురళీధర్, సృజన్ కుమార్, కే. ఉజ్వల, కళాశాల ప్రిన్సిపల్ ప్రమోద్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ చంద్రయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్ కుమారి జి. నీరజ, డిఆర్. పి. వరప్రసాద్, డిఆర్. శ్రీలత, ఎండి రహీం, జి, సత్యం, జీ, తిరుపతి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బంద్‌కి కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు

సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రం లోని ఓ ఫంక్షన్ హాలులో శుక్రవారం మంత్రి లక్ష్మణ్ కుమార్ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తేవడానికి బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీన తలపెట్టిన



తెలంగాణ బంధుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు బీసీల బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణంగా మద్దతిస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఎస్సీ ఎస్టీ మైనారిటీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. బీసీ బిల్లును అడ్డుకునే వాళ్లు కూడా ఈ బంద్‌లో పాల్గొంటున్నారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. బీజేపీ నైజం రాష్ట్ర ప్రజలకే కాదు, దేశం మొత్తానికీ బహిర్గ తమైందన్నారు. ప్రజల హక్కులను అడ్డుకోవడం, సామాజిక న్యాయాన్ని నిరాకరించడం వారి అలవాటు. అందుకే ఈ బంద్ కేవలం బీసీల కోసం మాత్రమే కాదు న్యాయం, సమానత్వం కోసం ప్రతి పోరుడు ముందుకు రావాల్సిన రోజు అని అన్నారు.

# జగిత్యాల వార్త

## క్రీడల్లో గెలుపోటములు సహజం

-జిల్లా విద్యాధికారి రాము


జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి జిల్లా పాఠశాలల అండర్ 14 బాల బాలికల బాస్కెట్ బాల్ టోర్నమెంట్ కం సెలెక్షన్స్ శుక్రవారం జిల్లా విద్యాధికారి రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఉన్నప్పుడే అన్నిరంగాల్లో ముందుకు వెళ్తారని అన్నారు. జగిత్యాల రూరల్ మండలం ఎం పీ ఓ. రవిబాబు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు ఎంతో అవసరమని అన్నారు. జిల్లా క్రీడల కార్యదర్శి చక్రధర్ రావు క్రీడా నివేదికలో ఈ క్రీడల్లో ఉమ్మడి జిల్లా లోని కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు సంబంధించిన బాల బాలికలు 100మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. ఈకార్యక్రమంలోపేట టి. ఎస్. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విశ్వ ప్రసాద్, అశోక్.. టి. పేట జిల్లా అధ్యక్షుడు రాజా మల్లయ్యా, పాఠశా హెచ్ ఎం. సరోజన, బాస్కెట్బాల్ కోర్ట్ నిర్మాణ దాత ఎడమల తిరుపతి రెడ్డి, బహుమతుల దాత, స్వామి రెడ్డి, మహేష్ రెడ్డి, తిరుపతి రెడ్డి, లక్ష్మీపూర్ పిడి మల్లీశ్వరి, జీవన్ రెడ్డి, పిడి లు నిరంజన్, క్రిష్ణ ప్రసాద్, అజయ్, వేణు, వెంకట్ లక్ష్మీ, జమున, సాగర్, కోటేశ్వరరావు, శ్రీనివాస్, నాయక్, భాస్కర్ లు పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

జగిత్యాల, రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల మండలం రూరల్ సోమనపల్లి గ్రామంలో శుక్రవారం రోజున పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్న టువంటి జాతీయ ఉచిత పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా 103 తెల్ల జాతి పశువులకు 125 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి ప్రాణాంతకమైందని ఇది వైరస్ వ్యాధి సూక్ష్మ క్రిమి సూక్ష్మజీవుల వలన పశువులకు ప్రబలి అధిక జ్వరము నోటిలో పొక్కులు పొడవడం సొంగ కారటం మేతమేయలేని లేని స్థితిలో ఉండి పశువులు చనిపోయే ప్రమాదంలో ఉన్నందున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు ఇప్పించుకొని పశువులను కాపాడాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వాసు పావని పొలాస వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ లైవ్ స్టాక్ అసిస్టెంట్లు విశాల్ నరేష్ జ్యోతి ఆఫీస్ సబ్బార్డినేట్స్ జడ రాజు వెంకటమ్మ గంగయ్య రాములు అనిత గ్రామ రైతులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ లో క్రియేటివ్ గెలాక్సీని ప్రారంభించిన కలెక్టర్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



విద్యార్థులకు ప్రాథమిక దశ నుండి సృజనాత్మకంగా పోటీ తత్వాన్ని పెంపొందించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డితో కలిసి వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో నర్సరీ నుండి రెండో తరగతి విద్యార్థులచే అద్భుతంగా ఏర్పాటు చేసినటువంటి "క్రియేటివ్ గెలాక్సీ" పేరుతో ప్రదర్శన కార్యక్రమాన్ని ఘనంగా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు తరగతి గదిలోని విషయాలను చాలా విశ్లేషణాత్మకంగా సమగ్రంగా తెలిపినట్లైతే వారిలో సృజనాత్మకత పెరుగుతుందన్నారు.ఆ సుజనాత్మకత ద్వారా నూతన విషయాలను తెలుసుకునేటువంటి అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. ఉపాధ్యాయులు బోధిస్తున్నటువంటి విషయాలు విద్యార్థులు క్రమం తప్పకుండా సాధన చేసినట్లయితే అన్ని రంగాలలో విజయం సాధిస్తారని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. తల్లిదండ్రులు సైతం ప్రాథమిక దశ నుండే విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందించడం ద్వారా చదువు పట్ల ఆసక్తితో పాటు విషయాలు నేర్చుకోవడానికి ఉత్సాహాన్ని చూపుతారని సూచించారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో నరేందర్ రెడ్డి సారధ్యంలో విద్యార్థులకు అత్యుత్తమ ప్రమాణాలతో నాణ్యతమైన విద్యను అందించడం కరీంనగర్ జిల్లాకే గర్వకారణమని కొనియాడారు. అదేవిధంగా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి అహర్నిశలు కృషి చేస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్పెషల్ బ్రాంచ్ నూతన కార్యాలయాన్ని ప్రారంభం

### -అధికారికంగా ప్రారంభించిన సిపి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



కమిషనరేట్ కేంద్రంలో స్పెషల్ బ్రాంచ్ (ఎస్ బి) కార్యాలయం నూతన భవనాన్ని శుక్రవారం సిపి గౌస్ ఆలం అధికారికంగా ప్రారంభించారు.ఇప్పటివరకు పోలీస్ కమిషనర్ నివాసం పైన ఉన్న స్పెషల్ బ్రాంచ్ కార్యాలయాన్ని, పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని అమరవీరుల స్మారక భవనంలోకి తరలించారు. ఈ సందర్భంగా సీపీ గౌస్ ఆలం పూజా కార్యక్రమాలు నిర్వహించి, నూతన కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ, నూతన భవనం ద్వారా స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి మెరుగైన వాతావరణం లభిస్తుందని, వారు మరింత సమర్థవంతంగా సేవలు అందించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. స్పెషల్ బ్రాంచ్ సేవలు పోలీస్ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తాయని, శాంతి భద్రతల పరిరక్షణకు వారి సహకారం ఎంతో ముఖ్యమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.నూతన భవనం లోకి మారిన స్పెషల్ బ్రాంచ్ కార్యాలయం సేవలను సీపీ అధికారికంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు శ్రీనివాస్, వెంకటస్వామి , విజయకుమార్ , మాధవి, యాదగిరిస్వామి , వాసాల సతీష్ , శ్రీనివాస్ లతో పాటు ఎస్పి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, శ్రీనివాస్ లతో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సిపిఆర్‌పై అవగాహన

శంకరపట్నం, ప్రభాతవార్త:



మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం 108 అంబులెన్స్ సిబ్బంది ఆధ్వర్యంలో సిపిఆర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా 108 ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులకు సిపిఆర్ పై అవగాహన తీసుకోవలసిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించారు. ఆకస్మికంగా గుండెపోటు వచ్చినప్పుడు మనిషిని ఎలా బ్రతికించాలి అనే విషయమే సిపిఆర్ అపర సంజీవని గా పిలవబడే ప్రక్రియ సిపిఆర్ తెలిపారు. నిర్వహించారు. గుండెపోటు వచ్చిన వ్యక్తికి తక్షణమే ప్రథమ చికిత్స అందించడం వల్ల ప్రాణాలు కాపాడవచ్చని పేర్కొన్నారు. ఆకస్మికంగా గుండెపోటుతో కుప్పకూలి తే వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి వాహనం వచ్చే వరకు సీపీఆర్ చేస్తే నిండు జీవితాన్ని కాపాడిన వారమవుతామన్నారు. అనంతరం విద్యార్థులచే సిపిఆర్ డెమోను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఎస్ఓ మాధవి క్లాస్ టీచర్ సౌజన్య 108 పైలెట్ కాజా ఖలీల్, విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ప్రపంచ ఆహార దినోత్సవ వేడుకలు

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



కరీంనగర్ అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఆహార దినోత్సవ వేడుకలను ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ వేడుకలకు కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి అధ్యక్షత వహించగా,ప్రియా మిల్క్ మేనేజర్ నరసింహారావు ముఖ్య అతిథిగా వచ్చి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నరసింహారావు మాట్లాడుతూ, ప్రతి ఏటా అక్టోబర్ 16న ప్రపంచ ఆహార దినోత్సవాన్ని నిర్వహించుకుంటారని తెలిపారు. ఆహార భద్రత ఎంత ముఖ్యమో ప్రతి మనిషికి తెలియజేయడమే ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశమన్నారు.ప్రపంచంలో పెరుగుతున్న జనాభా, తరుగుతున్న ఆహార నిల్వలు. ఆకలి చావులను పెంచుతుందన్నారు. ఏ ఒక్కరు కూడా ఆకలి కారణంగా మరణించకుండా ఉండాలన్నదే ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. అనంతరం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆహారాన్ని వృధా చేయకూడదని తెలియజేశారు.ఆహారం వృధా చేయకుండా పేదవారికి పంచటం ద్వారా కొంతమేరకు ఆకలితో అలమటిస్తున్న వారి సంఖ్యను తగ్గించవచ్చన్నారు. ఆహారం వృధా, మరోక కుటుంబాన్ని ఆకలి చావులకు దగ్గర చేస్తుందని తెలియజేశారు. ఆహారాన్ని జాగ్రత్తగా వినియోగించండన్నారు. ప్రపంచంలో ఆహార కొరత రాకుండా మీవంతు సాయం చేయండి అని తెలియజేశారు.ఈ వేడుకలలో కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపాల్, ఫుడ్ సైన్స్ అధ్యాపకులు,విద్యార్థినులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

## అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని సన్మానించిన లయన్స్ క్లబ్ సభ్యులు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని భగత్ నగర్ అల్ఫోర్స్ బ్రాంచ్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ శాతవాహన సభ్యులు,అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు స్వీకరించిన నరేందర్ రెడ్డి మరిన్ని విజయాలు భవిష్యత్ లో సాధించాలన్నారు.విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించడం ద్వారా వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు.తెలంగాణ రాష్ట్ర విద్యా రంగంలో 1991 నుండి విద్యార్థులకు విద్యాసంస్థల ఏర్పాటు ద్వారా అత్యుత్తమ విద్యను అందించడమే కాకుండా వారిని ఉత్తమ స్థానాలలో స్థిరపడేదందుకు కృషి చేస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ లయన్స్ క్లబ్ ఆఫ్ శాతవాహన కోశాధికారి పచ్చునూరి సురేందర్,మద్రిపల్లి మహేందర్,మెచినేని సత్యనారాయణ రావు,సిరిగిరి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## భగవతి,ఆర్విన్ ట్రీలో ఆర్గానిక్ దీపావళి వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:




కరీంనగర్ భగవతి,ఆర్విన్ ట్రీ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా శుక్రవారం నిర్వహించారు.కార్యక్రమాన్నిపాఠశాల ఛైర్మన్ బి రమణ రావు దీప ప్రజ్వలన చేసి ప్రారంభించగా విద్యార్థులు తమ బృందగానంతో అలరింప చేశారు.ఆర్గానిక్ దీపావళి గురించి ఎంతో చక్కగా వివరించారు.అనంతరం విద్యార్థులు నరకాసుర వధ నాటక ప్రదర్శన,నృత్య ప్రదర్శన తో అలరింపచేశారు.విద్యార్థులు తమ సృజనాత్మకతను జోడించి తయారు చేసిన దీపాలు ఎంతో ఆకర్షణీయంగా ఉండి విజేతలు గా నిలిచారు.పాఠశాల ఛైర్మన్ మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.అదేవిధంగా ప్రతి ఒక్కరూ పండగల గురించి,వాటి వెనుక ఉన్న పురాణ ఇతిహాసాలు తెలుసు కోవాలన్నారు.బాంబుల మోతలతో పర్యావరణం కలుషితం కాకుండా కాపాడుకోవాలని తెలియచేస్తూ అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పారమితలో ముందస్తు దీపావళి వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

నగరంలోని మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో దీపావళి ముందస్తు వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. వేడుకల్లో విద్యార్థులు సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడే వేషధారణలతో దీపావళి పండుగ ప్రాముఖ్యతను నాటక రూపంలో, కథల రూపంలో కళ్ళకు కట్టినట్లుగా వివరించారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి.పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలాజీ మాట్లాడుతూ చెడు పైన మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిర్వహించుకుంటామన్నారు. ఈ సంతోషకర సమయంలో తల్లి దండ్రులు చెప్పిన సూచనలకు తగ్గట్టుగా దీపాలు వెలిగించే సమయంలో, టపాసులు పేల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల అధినేత డా: ఇనుగంటి ప్రసాదరావు పారమిత తల్లిదండ్రులకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# బిసీలకు 42శాతం రిజర్వేషన్ సాధన నా ధ్యేయం

## బంద్‌కు సంపూర్ణ మద్దతు.. ఒడితల ప్రణవ్



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** మారుతున్న సమకాలిన సమాజంలో అధిక సంఖ్యాకులైన బలహీన వర్గాల ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణనలో తీసిన లెక్కల ప్రకారంగా బిసి కులాలకు 42శాతం రిజర్వేషన్ అన్ని స్థాయిలలో అమలు జరగడమే నా ధ్యేయమని, నేడు తలపెట్టిన సంపూర్ణ బంద్‌కు నేడు హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన సంపూర్ణ మద్దతు అందజేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత ప్రజాపాలనలో భాగంగా సబ్బండ వర్గాల బిసి ప్రజలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, కామారెడ్డి సభలో బిసి డిక్లరేషన్ ఇచ్చిన హామీ మేరకు బిసిలకు 42శాతం అమలు చేసేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అమలు చేసేదాక తనవంతుగా బిసిల పక్షాన పోరాటం విశ్రమించనని ప్రణవ్ తెల్పి చెప్పారు. 42శాతం అమలు చేసేందుకు ప్రభుత్వం తరుపున అన్ని విధాల కాంగ్రెస్ పార్టీ దిశ నిర్దేశం చేసిందన్నారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఇంటింటా కులగణన సర్వేను పక్కగా చేయడం జరిగిందని శాసనసభలో బిసి బిల్లును అమోదించామని, లోకల్ బాడీ ఎన్నికలలో వాటిని అమలు చేసేందుకు ప్రత్యేక జీవోను విడుదల చేసామని ప్రణవ్ బాబు తెల్పిచెప్పారు. బిసిల రిజర్వేషన్‌ను కేంద్ర ప్రభుత్వా నికి పంపించడం జరిగి నప్పటికి బిసిల పట్ల ఎన్‌డిఏ ప్రభుత్వానికి చిత్తశుద్దిలేదని ఆయన అన్నారు. చిత్తశుద్ది ఉంటే వెనువెంటనే గవర్నర్, రాష్ట్రపతి దగ్గరికి పంపిన బిసి బిల్లును అమోదించాలని ఒడితల ప్రణవ్ బాబు డిమాండ్ చేసారు. బిసిల పట్ల బిజెపి నేతలకు చిత్తశుద్ది ఉంటే బిల్లు అమోదింపజేయాలని డిమాండ్ చేసారు. బిల్లు కోర్టులో బలమైన వాదనలు వినిపించామని, ఆరునూరైన 42శాతం రిజర్వేషన్‌తో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి తీరుతామని ప్రణవ్ బాబు తెల్పిచెప్పారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని సబ్బండ వర్గాల వ్యాపార, వాణిజ్య సంస్థలు, విద్యాసంస్థలు, పెట్రోల్ పంపులు, సినిమా హాల్‌లు, బ్యాంకులు, కార్యాలయాలు సంపూర్ణ మద్దతు ప్రకటించి బంద్ పాటించాలని ప్రణవ్‌బాబు విజ్ఞప్తి చేసారు.




## ఘనంగా అనస్తీషియా దినోత్సవం

**హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



మత్తు వైద్య నిపుణులు డాక్టర్ నల్ల నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం హుజూరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రపంచ అనస్తీషియా దినోత్సవంను వైద్యులు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శస్త్ర చికిత్సలు అత్యవసర పరిస్థితుల్లో రోగుల ప్రాణాలను కాపాడడంలో అనస్తీషియా నిపుణుల సేవలు అత్యంత అవసరమన్నారు. మత్తు వైద్య విధానం ఆవిష్కరణ తర్వాత శస్త్రచికిత్సల్లో వచ్చిన విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. అనస్తీషియా అనేది కేవలం నొప్పిని తెలియకుండా చేయడమే కాదు, క్లిష్టమైన ఆపరేషన్లలో రోగి యొక్క ప్రాణాలను కాపాడే శక్తివంతమైన సాధన అన్నారు. మత్తు డాక్టర్లు కేవలం ఆపరేషన్ థియేటర్‌కే పరిమితం కాకుండా ఐసీయూ, అత్యవసర విభాగాల్లోనూ క్రిటికల్ కేర్ సేవలు అందిస్తారని అన్నారు. అనంతరం పలువురు వైద్యులు డాక్టర్ నారాయణ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సోమశేఖర్, తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్వాతి ఉమా, గ్లోరీనా, రెజీయన, జ్యోతి, సునీత, శివ, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# బిసి సంఘాల బంద్‌కు బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు

## ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిసిలకు కొద్ది రోజుల్లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యదావిధిగా 42శాతం రిజర్వేషన్లు అమలయ్యే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బిసి కుల సంఘాల నేడు ఇచ్చిన బంద్ పిలుపుమేరకు హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిదిలో సబ్బండ వర్గాల ప్రజలు బంద్ పాటించి మద్దతు తెలుపాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సంపూర్ణ బంద్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని హుజురాబాద్ నియోజవర్గ బిఆర్ఎస్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తన ప్రకటనలో పేర్కొంటూ ఎన్నికలకు ముందు కామారెడ్డి సభలో బిసి డిక్లరేషన్ ఇచ్చిన హామీ మేరకు బిసిలకు 42శాతం అమలు చేయలేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిసిలను మోసం చేస్తున్నారని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డితీవ్రంగా దుయ్యబట్టారు. ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పెట్టిన మ్యానిఫెస్టో పేరుతో బిసిలను మోసం చేసిందని బిసి రిజర్వేషన్ కోసం రాష్ట్ర స్థాయిలో బిసిల బంద్‌కు బిఆర్ఎస్‌పార్టీ మద్దతు తెలుపుతూ న్యాయపోరాటం చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తన ప్రకటనలో హెచ్చరించారు. ప్రభుత్వం ఇంటింటా కులగణన సర్వేలో అనేక అవక తవకలు జరిగాయని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానికి బిసిల పట్ల చిత్తశుద్ది ఉంటే గవర్నర్, రాష్ట్రపతి దగ్గరికి పంపిన బిసి బిల్లును వెంటనే అమోదించాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు. బిసిల పట్ల నిజమైన ప్రేమ ఉన్నదంటే కేవలం బిఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉన్నదన్నారు. శనివారం జరిగే బంద్‌లో నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సంపూర్ణంగా పాల్గొనాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేసారు.

## కిట్స్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ సురేష్ కు డాక్టరేట్

**హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



హుజూరాబాద్ మండలం సింగాపూర్ లోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న పెంచాల సురేష్ కు డాక్టరేట్ పట్టా లభించింది. ఆయన నిట్ మేఘాలయ నుండి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసిఈ) విభాగంలో తన పి.హెచ్.డి పరిశోధనను డాక్టర్ శ్రావణ్ కుమార్ బండారి, ప్రొఫెసర్ వివి. మణి, ప్రొఫెసర్ ఎండి. సెల్వరాజ్ ల మార్గదర్శకత్వంలో అనలైటికల్ ఫ్రేమ్ వర్క్, పర్ఫార్మెన్స్ అనలైసిస్ ఆఫ్ ఇంటెలిజెంట్ రిఫ్లెక్టింగ్ సర్ఫేస్ ఎయిడెడ్ 6 జి కమ్యూనికేషన్ సిస్టమ్స్ అనే అంశం పై తన పి.హెచ్.డి ని పూర్తి చేశారు. ఆయన 10 పరిశోధనా పత్రాలు ప్రచురించారు. సురేష్ కు డాక్టరేట్ రావడం పట్ల మాజీ ఎమ్మెల్యే, కిట్స్ కార్యదర్శి వి. సతీష్ కుమార్, డైరెక్టర్, డాక్టర్ కే. శంకర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి. ఇంద్రనీల్, రిజిస్ట్రార్ రాజేశ్వర రావు లు అభినందించారు.

## సిపిఆర్‌పై పారిశుద్ధ్య కార్మికులకు అవగాహన

### గుండె సంబంధిత వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలి..

### డిప్యూటి డిఎం అండ్ హెచ్‌వో చందు



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** నేటి సమాజంలో గుండె సంబంధిత వ్యాధుల వల్ల మరణాల సంఖ్య అధికంగా పెరుగుతుందని, దీనిని అరికట్టడానికి ప్రతి ఒక్కరు సిపిఆర్ (కార్డియోపల్మనరీ రిసస్టిటేషన్) అవగాహన కల్గి ఉండాలని గ్రహించి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్య కార్మికులకు బుధవారం సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌వో చందు, మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్‌లు హజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఎప్పుడు నేను ఆరోగ్యంగానే ఉన్నాను.. నాకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేవు అని అనుకుంటు ఉంటారు. కానీ, ఆ నిర్లక్ష్యం వల్లనే రోగాలు అధికంగా అయ్యే అవకాశం ఉందని, బిపి, షుగర్ ఉన్న వారు ఎప్పటికప్పుడు వైద్యులు సూచించిన విధంగా మందులు వేసుకోవాలని వారు అన్నారు. 15-30 రోజులకు ఒకసారి వైద్యునితో పరీక్షలు నిర్వహించాలన్నారు. సపాయి కార్మికులు ఎల్లప్పుడు సిపాయిలుగా పనిచేస్తారని ప్రతి ఒక్కరు సిపిఆర్‌పై అవగాహన కల్గిఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు సిపిఆర్ చాలా ఉపయోగ పడుతుందన్నారు. గుండె కొట్టుకోవడం మందగించినప్పుడు చేసే అత్యవసర ప్రథమ చికిత్స సిపిఆర్ అని, గుండెపోటు ఆకస్మాత్తుగా సంబంవించినప్పుడు చేసే అత్యవసర పరిస్థితులో ఉపయోగపడేది సిపిఆర్ అని, అందరు జాగ్రత్తగా గ్రహించాలని వారు సూచించారు. గుండె సంబంధిత వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలని, అలాంటి వారికి ప్రభుత్వ పాఠశాలలో వైద్యులు అందుబాటులో ఉంటారని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తులసీదాస్ కార్మికులకు సిపిఆర్‌పై నిశితంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, హెల్త్ ఎడ్యూకేటర్ మోహన్‌రెడ్డి, పంజాల ప్రతాప్‌గౌడ్, సానటరి ఇన్స్‌పెక్టర్ మహేష్, సదానందం, హెల్త్ సూపర్ వైజర్ అరుణ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, పారిశుధ్య జవాన్లు, కార్మికులు పలువురు పాల్గొన్నారు.

## 245 పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలంలో గో జాతి, గేదె జాతి పశువులకు పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ద్వారా ఈ నెల 15 నుండి నవంబర్ 15 వరకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం చేపట్టడం కొనసాగుతుందని వీణవంక పశు వైద్యాధికారి శ్రీకాంత్ వివరించారు. అందులో భాగంగానే శుక్రవారం మండలములోని వల్భాపూర్ గ్రామంలో 245 పశువులకు టీకాలు వేసినట్లు వైద్యాధికారి డా. శ్రీకాంత్ తెలిపారు.

## అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన ఉండాలి

**హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



అగ్ని ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, వాటిని ఏ విధంగా నివారించవచ్చో తెలిసి ఉండాలని హుజూరాబాద్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలు జరుగు విధానాలు, దాన్ని నివారించడానికి చేపట్టవలసిన చర్యల గురించి వారు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు టి. పవన్ కుమార్, ఎల్ఎఫ్ నరేందర్, డిఓపి ప్రసాద్ రెడ్డి, ఫైర్ మెన్స్ శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎపి ప్రభుత్వం, పోలీసుల తీరుపై మండిపడ్డ జర్నలిస్టులు

## సాక్షి ఎడిటర్‌పై వేధింపులను ఖండిస్తూ పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ నిరసన

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఎపి ప్రభుత్వం, పోలీసుల తీరుపై జర్నలిస్టులు మండిపడ్డారు. సాక్షి ఎడిటర్‌పై ఎపి పోలీసులు వేధింపులు, అక్రమ కేసులకు వ్యతిరేకంగా పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన చేపట్టారు. తెలంగాణ స్తూపం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాజీవ్ రహదారి పై వివిధ ప్రజాసంఘాలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఎపి ప్రభుత్వానికి, పోలీసుల వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేసి ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గుర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మూల స్తంభాల్లో ఒక్కటైన మీడియా ప్రతిపక్ష పాత్ర పోషించడం సర్వసాధారణమని, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతున్నారనే కక్షతో సాక్షిపై కక్ష కట్టి, సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డిపై పోలీసులు వేధింపులకు గురి చేయటం సరికాదన్నారు. ప్రభుత్వానికి ఏవైనా అభ్యంతరాలుంటే వివరణ ఇవ్వాలి తప్ప కేసులు బనాయించి బెదిరించాలని చూడటం పత్రికా స్వేచ్ఛను హరించడమేనన్నారు. ఈరోజు ఇది సాక్షికి సమస్య కావచ్చు కానీ పాత్రికేయులు, ప్రజాస్వామిక వాదులు మేల్కొనకపోతే ఇది రేపు అందరికి, ముఖ్యంగా ప్రజాస్వామ్యంకు పెనుసమస్యగా పరిణమిస్తుందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ప్రభుత్వాలు పత్రికా స్వేచ్ఛపై దాడి చేయడం దారుణమని



అన్నారు. సాక్షి ఎడిటర్‌పై కక్ష సాధింపు చర్యలు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ కోశాధికారి ఆరెల్లి మల్లేష్, జర్నలిస్టులు ఎర్రోజు వేణుగోపాల్, బెజ్జంకి నరేష్, కాల్వ రమేష్, ముద్దసాని సమ్మయ్య, మోత్కూరి శ్రీనివాస్, కీర్తి రమేష్, చిలుకశెట్టి రాజు, కేతిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, ఆరుకటి మల్లేష్ యాదవ్, అడ్డగుంట రాజేందర్, మద్ది సతీష్ రెడ్డి, కొయ్యాడ తిరుపతి, మొగిలి, కత్తెర్ల చందర్, మేకల సంతోష్, వెంకటేష్, మారుపాక అంజయ్య, సంకె రాజు, తోట సతీష్, చందర్, ప్రసాద్ , దొమ్మటి రాజేష్, నల్లాపు తిరుపతి, తిరుమల సురేష్, నాగపూర్ తిరుపతి, హరిప్రసాద్, మామిడాల కుమార్, గాదె బాలయ్య, తాళ్ల రమేష్, గుర్రం వంశీ, జంగ సంపత్ యాదవ్, గొర్రె తిరుపతి, ముంజె శ్రీనివాస్, అమర్, శ్రీనివాస్, బాలయ్య, వినయ్, కుమార్, శ్రీనివాస్, వామపక్ష నాయకులు కల్లేపల్లి అశోక్, సీపల్లి రవీందర్, మానస్ కుమార్, బిఆర్ఎస్ నేతలు ఉప్పు రాజ్ కుమార్, పెంచల శ్రీధర్, బొడ్డుపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిబిజికెఎస్ ఫిట్ సెక్రటరీగా ఉప్పరి రాజ్‌కుమార్

గోదావరిఖని, ప్రభాతవార్త:



టిబిజికెఎస్ ఆర్జీ 1 జిఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీగా ఉప్పరి రాజ్‌కుమార్ నియమితులయ్యారు. గోదావరిఖనిలోని టిబిజికెఎస్ కార్యాలయంలో జిఎం ఆఫీస్ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా జిఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీగా ఉప్పరి రాజ్‌కుమార్‌ను నియమిస్తూ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు వడ్డెపల్లి శంకర్ ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన యూనియన్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, నాయకులు నూనె కొమరయ్య, పర్లపల్లి రవి, చెల్పూరి సతీష్, ఇందూరు సత్యనారాయణ, ప్రవీణ్, జలపతి రెడ్డిలకు రాజ్‌కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ టిబిజికెఎస్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

## అంగరంగ వైభవంగా దసరా, దీపావళి ఉత్సవాలు నిర్వహిస్తాం

**-సింగరేణి ఆర్జీ I అధికార ప్రతినిధి ముప్పిడి రవీందర్ రెడ్డి**

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో ఈ నెల 19న గోదావరిఖనిలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో అంగరంగ వైభవంగా దసరా, దీపావళి ఉత్సవాలు నిర్వహిస్తామని అధికార ప్రతినిధి ముప్పిడి రవీందర్ రెడ్డి తెలిపారు. భారీ సెట్టింగ్స్, సినీ నటుడు అలీ, మిమిక్రీ స్టార్ శివారెడ్డి, గాయని గీతామాధురి, జబర్దస్త్ బుల్లెట్ భాస్కర్ టీం, గోవింద డాన్స్ గ్రూప్ వారి పాటలు, డాన్స్‌లు, వివిధ వినోద కార్యక్రమాలు అందరినీ అలరించే విధంగా అద్భుతమైన ప్రదర్శనలు చేపట్టనున్నట్లు తెలిపారు. భారీ రావణ దహనం కార్యక్రమం, ఆకాశాన్ని అంటే విధంగా తారాజువ్వల పటాకుల ప్రదర్శన, మిరుమిట్లు గొలిపే విద్యుత్తు కాంతుల వెలుగులు, తెలంగాణ రుచుల సమ్మేళనాలు, పలు రకాల ఫుడ్ స్టాల్స్, ఆకర్షణీయమైన ఎగ్జిబిషన్ల స్టాల్స్, చిన్నవారి నుండి మొదలుకొని పెద్దవారి వరకు అలరించే విధంగా పలు వినోద విన్యాసాలు, స్పెషల్ కాంఫ్ ఫైర్ తదితర ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు, సింగరేణి ఉద్యోగులు, యూనియన్ ప్రతినిధులు, అన్ని సంఘాల నాయకులు, పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

## బిసి జెఎసి రాష్ట్ర బంద్‌కు ఎఐఎస్ఎఫ్ సంపూర్ణ మద్దతు

**ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం**

గోదావరిఖని, ప్రభాతవార్త:

42శాతం రిజర్వేషన్ల సాధనకు బిసి సంఘాల జెఎసి ఇచ్చిన నేటి బంద్ ఫర్ జస్టిస్‌కు ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సంపూర్ణ మద్దతును ప్రకటించిందని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం తెలిపారు. నేడు బిసి జెఎసి రాష్ట్ర బంద్‌లో ఎఐఎస్ఎఫ్ పక్షాన ప్రత్యక్షంగా జిల్లా వ్యాప్తంగా బంద్‌లో పాల్గొంటామని తెలిపారు. బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న బిజెపిని గద్దదింపాలని పిలుపునిచ్చారు.

## జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన శ్రీవాణి విద్యార్థులు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



మేరా యువభారత్ ఆధ్వర్యంలో మండల స్థాయి పోటీలు నిర్వహించగా జిల్లా స్థాయి కి ఎంపికయ్యారు. శ్రీవాణి జూనియర్, డిగ్రీ కళాశాల కు చెందిన విద్యార్థులు అథ్లెటిక్స్ లో 100 మీటర్స్ రన్నింగ్ లో బాయ్స్ విభాగంలో పానేటి శాంతి కుమార్ మొదటి స్థానం సాధించగా, భయ్యా మహేష్ ద్వితీయ స్థానం సాధించారు. గర్ల్స్ 100 మీటర్స్ రన్నింగ్ పోటీలో పెండెం అభినయశ్రీ మొదటి స్థానం సాధించగా, నిట్టూరి అంకిత ద్వితీయ స్థానం సాధించింది. షాట్ పుట్ బాయ్స్ విభాగంలో బయ్య మహేష్ మొదటి స్థానం సాధించగా, పానేటి శాంతి కుమార్ ద్వితీయ స్థానం సాధించారు. చెస్ పోటీలో బాయ్స్ నుంచి ద్వితీయ స్థానం ఉప్పం శివప్రసాద్ , గర్ల్స్ నుంచి అలియా ద్వితీయ స్థానం సాధించారు. ఈ పోటీలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక అభినందించారు. ఈ పోటీలకు విద్యార్థులను సన్నద్ధం చేసి ఈ విజయాన్ని అందించిన కళాశాల పిడి సతీష్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలు, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి హైస్కూల్‌లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి హైస్కూల్‌లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ (ఎస్ఎల్‌సి) ప్రోగ్రాంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తాము నేర్చుకున్న అంశాలను ప్రదర్శిస్తూ, ప్రాజెక్టులు ప్రదర్శించి, తమ ప్రతిభను వినూత్నంగా చూపించారు. ప్రధాన అతిథిగా చైర్ పర్సన్, కరస్పాండెంట్ మంజుల శ్రీనివాస్ రెడ్డి, లీడ్ ఎఐఎం ఐశ్వర్య హాజరై విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు తమ నేర్చుకున్న విషయాలను తల్లిదండ్రుల ముందు ప్రదర్శించడం ఎంతో గొప్ప అవకాశమని, ఇది పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులున్నారు.

# పెద్దపల్లి వార్త

## గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సిపిఎం నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త:




బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని ప్రధాన చౌరస్తాలో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య మాట్లాడుతూ బిసిలకు 42శాతం రిజర్వేషన్స్ అమలు కోసం ఛలో రాజ్ భవన్ కార్యక్రమంలో గవర్నర్‌కు మెమోరండం ఇవ్వడానికి వెళ్లిన సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకత్వానికి కలిసేటం ఇవ్వకుండా వారిని నిరంకుశంగా అరెస్ట్ చేయడం ఖండిస్తున్నామన్నారు. అరెస్టులు చేసినంత మాత్రాన ఉద్యమాలు ఆగవని, సమస్యల పరిష్కారం ఒక్కటే మార్గమని అన్నారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్ల విషయంలో బిజెపి రెండు నాలుకల ధోరణితో వ్యవహరిస్తుందని అన్నారు. కేంద్రంలో బిసి రిజర్వేషన్ల బిల్లును, ఆర్డినెన్స్‌ను అడ్డుకుంటు మరో పక్క 18న బిసి జెఎసి ఇచ్చిన బంద్ పిలుపునకు బిజెపి మద్దతు తెలియచేయడం సిగ్గుచేటు అన్నారు. కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు అఖిల పక్షం వేసి ఢిల్లీ కేంద్రంగా పోరాటం చేయాలని, ఈ పోరాటానికి సిపిఎం పూర్తి మద్దతు ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సెక్రెటరియట్ మెంబర్స్ వేల్పుల కుమారస్వామి, ఎ.మహేశ్వరి, జిల్లా కమిటీ సభ్యులు మేదరి సారయ్య, ఎం. భాగ్యలక్ష్మి, పి.భాస్కర్, ఎస్.కృష్ణకుమారి, వి.పావని, జి.ప్రమీల, ఫర్విన్, బి.పద్మ తదితరులున్నారు.

## నేడు బిసి బంద్‌ను విజయవంతం చేయండి

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్**

గోదావరిఖని, ప్రభాతవార్త:



రాష్ట్రంలో బిసి రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నేడు జరిగే బిసి బంద్‌ను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్ పిలుపునిచ్చారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 42శాతం రిజర్వేషన్ పేరుతో కాంగ్రెస్ కుటిల రాజకీయాలు చేసిందని అన్నారు. కేవలం ఎన్నికల కోసం హడావిడిగా లోపభూయిష్టంగా జీవో నెంబర్ 9 నోటిఫికేషన్ నాడు విడుదల చేసి ఈ జీవో కోర్టులో స్టే వచ్చే విధంగా వ్యవహరించిన కుటిల కాంగ్రెస్ నీతి బిసిల విషయంలో బట్టబయలు అయ్యిందన్నారు. బిసి రిజర్వేషన్ సాధనకై బిసి సంఘాలతో కలిసి నేటి బంద్‌ను విజయవంతం చేయడానికి ప్రతి బిజెపి కార్యకర్త పాల్గొనాలని అన్నారు. ఈ సమావేశంలో మేరుగు హన్మంత్ గౌడ్, కొండపర్తి సంజీవ్, జక్కుల నరహరి, మచ్చ విశ్వాస్, మిట్టపల్లి సతీష్, ఐత పవన్ కుమార్, మాదారబోయిన రాకేష్, సిలివేరి అంజి, అందె రాజ్ కుమార్, జనగామ శివరాం, ఇరుగురాల శివ, బియ్యాల మహేందర్, తోకల రాజు, గాదె రాజమల్లు, చెన్నూరి రమేష్, కాంపల్లి రఘు తదితరులున్నారు.

## అక్రమ టేకు కలప పట్టివేత

**కొత్తపేట గ్రామం నుండి రవాణా**

చందుర్తి అక్టోబర్ 17 ప్రభాతవార్త:

చందుర్తి మండలం కొత్తపేట గ్రామం నుండి అక్రమంగా టేకు కలపను రవాణా చేసి రుద్రంగిలో భద్రపరచగా సిసిఎస్ పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. గసి కంటి గంగారెడ్డి అనే వ్యక్తి ఆధీనంలో ఉన్న ఈ కల పను పక్క సమాచారంతో పోలీసుల పట్టుకున్నారు. సుమారు 35 కలప దుంగల ను పట్టుకున్నారు, పట్టుకున్న కలపను పోలీసులు అటవీశాఖ అధికారులు కొప్పగించారు. రాత్రి కావడంతో అటవీశాఖ అధికారులు టేకు కలప విలువను అంచనా వేయలేదు. శనివారం రాత్రి కలప అంచన విలువను తెలియజేస్తామని ఎఫ్ఆర్ఓ రాఘవేంద్రరావు తెలిపారు. గత కొద్ది కాలంగా కొత్తపేట అటవీ ప్రాంతం నుండి టేకు కలప అక్రమ రవాణా జరుగుతుంది. పక్క సమాచారంతో పోలీసులు దాడి చేశారు.

# పిల్లలలో పోషణ లోప నివారణకు పటిష్ట చర్యలు

**శుక్రవారం సభలో ప్రభుత్వ సేవల పర్యవేక్ష**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

*గంగాధర,ప్రభాత వార్త:* గంగాధర మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసం, శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ... శుక్రవారం సభలో భాగంగా ప్రతి శుక్రవారం ప్రభుత్వ పాఠశాల, ఆరోగ్య కేంద్రం అంగన్వాడీ సేవలను పర్యవేస్తామని తెలిపారు. శుక్రవారం సభలో మహిళలకు ఆరోగ్య పరీక్షలు, ఉచితంగా మందులు అందజేస్తున్నామని అన్నారు. మహిళల్లో రక్తహీనతను గుర్తించి వారికి ఐరన్ మాత్రలు అందించడం, సరైన పోషకాహారం సూచించడం ద్వారా జిల్లాలో రక్తహీనత గుర్తించిన మహిళల్లో 35 శాతం వరకు సాధారణ స్థితికి చేరుకున్నారని తెలిపారు. శుక్రవారం సభలో ప్రభుత్వ పథకాల సద్వినియోగంపై అవగాహన కల్పిస్తున్నా మని, అంగన్వాడీలో పిల్లల చదువుపైనే మాత్రమే కాకుండా వారి పోషణ ఆరోగ్యం విషయంలో శ్రద్ధ చూపుతారని అన్నారు. పిల్లల బరువు ఎత్తులను పర్యవేక్షిస్తూ, పోషణ లోపం లేకుండా చూస్తామని అన్నారు. అంగ న్వాడీల్లో విటమిన్ గార్డెన్ల ద్వారా కూరగాయల సేద్యం చేస్తూ వాటిని మధ్యాహ్న భోజనంలో






వినియోగిస్తున్నామని అన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా 45 రకాల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, మహిళలు సద్వి నియోగం చేసుకోవాలని అన్నారు. చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం మాట్లా డుతూ... మహిళలు కుటుంబ సభ్యుల ఆరోగ్యం పోషణపై మాత్రమే శ్రద్ధ పెడుతూ తమ ఆరోగ్యాన్ని పట్టించు కోవడం లేదని అన్నారు. మహిళల సంక్షేమం, ఆరోగ్యం గురించి జిల్లా కలెక్టర్ ఆలోచించి శుక్రవారం సభ కార్యక్రమం నిర్వహించడం అభినంద నీయమని అన్నారు. జిల్లాలో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల బలోపేతానికి కృషి చేస్తున్నారని తెలిపారు. అదే విధంగా రాష్ట్రప్రభుత్వం మహిళా సంక్షేమానికి కట్టుబడి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే రాష్ట్రం అభివృద్ధి రాష్ట్రం చెందుతుందన్న ముఖ్యమంత్రి సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళుతోందని తెలిపారు. సంక్షేమ పథకాలు కొనసాగిస్తూనే మరిన్ని కార్యక్రమాలతో ముందుకు వెళతామని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని పేర్కొ న్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహు మతులు ప్రదానం చేశారు. గర్భిణీలకు సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో గంగాధర తహ సీల్దార్ అంబటి రజిత, ఎంపిడిఓ రాము, సిడిపిఓ నర్సింగరాణి, ఎంఈఓ ప్రభాకర్ రావు, ఐసీడీఎస్ సూపర్వైజర్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలి

**మల్యాల, ప్రభాతవార్త**

భారతదేశంలో వేల సంవత్సరాల నుండి అణచివేతకు గురవుతున్న ఎస్సీ, ఎస్టీ ,బీసీ వర్గాలకు డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా కల్పించిన రిజర్వేషన్లను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా అరకొర రిజర్వేషన్లను కల్పిస్తూ బీసీలను సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో అడ్డుకుంటున్న ప్రభుత్వాలు జనాభా జనాభా ను ప్రాతిపదికన బీసీలు 56!! ఉన్నప్పటికీ కనీసం 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా అడ్డుకుంటున్న ప్రభుత్వాలుఒక చేత్తో ఇస్తూనే ఇంకో చేత్తో గుంజుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ శనివారం నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలని మల్యాల మండలం అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కోరారు, కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ముప్పారపు రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లి కిషన్, మునుగోరి అజయ్ ,మారంపల్లి చిన్న నరసయ్య ,నక్క నరేష్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు గురుకుల విద్యార్థులు ఎంపిక

**మల్యాల, ప్రభాతవార్త**



మల్యాల మండలంలోని తాటిపల్లి గురుకుల బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మానస తెలిపారు, ఇటీవల సిరిసిల్ల జిల్లాలోని కొదురుపాక లో జరిగిన అండర్ 17 బాలికల ఉమ్మడి వాలీబాల్ పోటీలలో జగిత్యాల జిల్లా జట్టు మొదటి స్థానం సాధించ దంలో కీలకపాత్ర వహించ దంతో పాటు అత్యంత ప్రతిభ కనబరిచిన తాటిపల్లి గురుకుల పాఠశాలకు చెందిన దర్శిని ఈనెల 18 నుండి 20 వరకు మహబూబ్నగర్ లో జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు వివరించారు, ఈ సందర్భంగా విద్యార్థిని శుక్రవారం పాఠశాల ప్రిన్సిపాల్ మానసతోపాటు పీఈటీ మధులికలు అభినందించారు, కార్యక్రమంలో ఎంఈఓ జయసింహారావు తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## వ్యక్తి అదృశ్యం

**గంగాధర,ప్రభాత వార్త:** మండల కేంద్రం లోని గోపాల్ రావు పెల్లి గ్రామ నికి చెందిన రసూరి శంకరయ్య s/.పాపయ్య వయసు 53 సం రాలు అప్పుల బాధలు భరించలేక గురువారం రోజున ఉదయం 10 గంటలకు ఇంట్లో నుండి పనికి వెళ్తున్నని చెప్పి వెళ్లి ఇంటికి రాకపోవడం తో కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తునట్లు గంగాధర ఎస్ ఐ వంశీ కృష్ణ తెలిపారు

## నేడు పలు గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మల్యాల, ప్రభాతవార్త**

మల్యాల మండలం తక్కలపల్లి, తాటిపల్లి లోని విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలో పలు మరమ్మతు పనులు నిర్వహిస్తున్నందున ఈనెల 18 శనివారం రోజు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు తక్కలపల్లి మేడం పల్లి, మానాల గ్రామాలకు, అలాగే మధ్యాహ్నం 3 గంటల నుండి 4: 30 వరకు తాటిపల్లి లంబాడిపల్లి గ్రామాల వినియోగదారులతోపాటు వ్యవసాయబావులకు విద్యుత్ సరఫరా లో అంత రైం కలుగుతుందని వినియోగదారులు రైతులు సహకరించాలని మల్యాల విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ దోశ దయానంద్ ఒక ప్రకటనలో కోరారు,

## అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీ కొన్న లారీ

**గంగాధర,ప్రభాత వార్త:**



గంగాధర మండలం గర్షకుర్తి గ్రామంలో శుక్రవారం రోజున మధ్యాహ్నం 12 గంటల సమయంలో. శ్రీ రాధా రాణి రోడ్ లైన్స్ ట్రాన్స్ పోర్ట్స్ సంస్థకు చెందిన హర్యానా రాష్ట్రానికి చెందిన బీఆ 38 తీసీ 9263 అనే నెంబర్ కలిగిన పెద్ద కంటైనర్ దారి తెలియక అదుపు తప్పి ఆచంపెల్లి నుండి ఘర్షకుర్తి వైపు వస్తూ రోడ్ పైన ఉన్న కరెంట్ వైర్స్ ను తెంపుకుంటు వెళ్లి కల్వకోట సత్యనారాయణ ఇంటి గోడను బలంగా ఢీకొంది.దానితో గోడ పూర్తిగా ధ్వంసం అయ్యినది పక్కనే ఉన్న విద్యుత్ స్తంభంను కూడా ఢీ కొట్టడంతో స్తంభం పూర్తిగా విరిగిపడినది . విద్యుత్ స్తంభం, వైర్లు ధ్వంసమై భారీ నష్టం జరిగింది. లారీ ముందు భాగం తీవ్రంగా దెబ్బతింది. ప్రమాద సమయంలో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.డ్రైవర్ వివరాలు తెల్సుకోగా అతని పేరు సబీర్ గా తెలిసింది డ్రైవర్‌ను బయటకు తీసి సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. విద్యుత్ స్తంభం విరిగిపోవడంతో అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ప్రమాద స్థలాన్ని పరిశీలించిన గంగాధర ఎస్ ఐ వంశీకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# చొప్పదండి వార్త




## అక్షయ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు

**చొప్పదండి ప్రభాతవార్త**




మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని అక్షయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తుగా దీపావళి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వ హించారు ఈ సందర్భంగా దీపాలను వెలిగించి దీపావళి ప్రాముఖ్యతను విద్యార్థులకు చాటిచెప్పారు ఈ మేరకు పాఠశాల కరస్పాండెంట్ తమ్మిడి కనకరాజు ప్రిన్సిపాల్ తమ్మిడి శ్రీమతి మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని పండగలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సంకల్పంతో దీపాలు వేడుకలను నిర్వహించి దాని ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించి చెప్పామని తెలిపారు విద్యార్థులు సంస్కృతి సాంప్రదాయాలను అలవర్చుకుంటేనే భావితరాలకు అవి అందుతాయని తెలిపారు ప్రతి విద్యార్థి విద్యారంగం తో పాటు అన్ని రంగాలలో రాణించేలా అత్యున్నత శిక్షణను అందిస్తున్నామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు

## లయన్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

**మల్యాల, ప్రభాతవార్త**




మల్యాల మండలం నూక పల్లి గ్రామంలో శుక్రవారం గ్రామానికి చెందిన మహమ్మద్ ఇబ్రహీం జ్ఞాపకార్థం వారి కుమారులు ఎండి ఉస్మాన్ (ట్రాన్స్కో ఏ డి ఈ), ఎండి అబ్దుల్ అజీజ్ లు నిర్వహణలో లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం కు స్పందన లభించింది, ఈ సందర్భంగా 120 మంది కంటి శిబిరానికి హాజరు కాగా వైద్యులు వారిని పరీక్షించి 55 మందికి ఆపరేషన్ ఉన్నదని గుర్తించి వారిని ఉచితంగా రవాణా ద్వారా కరీంనగర్లోని రేకుర్తి వద్ద గల కంటి ఆసుపత్రికి తరలించారు, లయన్స్ క్లబ్ రేకుర్తి ఐ హాస్పిటల్ నందు శనివారం ఉదయం ఆపరేషన్ నిర్వహించి మరుసటి రోజు నూకపల్లి కి పంపించడం జరుగుతుందని లయన్ తాటిపాముల వినోద్ కుమార్ చార్టర్ ప్రెసిడెంట్ శ్రీరాముల సుదర్శన్, లయన్స్ క్లబ్ జగిత్యాల అధ్యక్షులు వడ్లగట్ల శంకర్, ప్రధాన కార్యదర్శి గుండేటి గంగాధర్, కోశాధికారి సామల శ్రీహరి, లయన్ క్లబ్ సభ్యులు కట్ట శ్రీనివాస్ కాసారం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు, కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మారంపల్లి లక్ష్మణ్, చలిమల రాజలింగం, సింగం వైస్ చైర్మన్ కనికట్ల అజయ్ ,కనికట్ల నాంపల్లి, తుంగపల్లి మోహన్ ,ముద్దం శ్రీనివాస్ పాల్గొన్నారు

# జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నం

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నారాయణ

రుద్రంగి ప్రభాతవార్త:

సుప్రీమ్ కోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నమని రుద్రంగి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడునారాయణ అన్నారు. సుప్రీమ్ కోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిఆదేశానుసారం శుక్రవారం రుద్రంగి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నారాయణ ఆధ్వర్యంలో అఖిలపక్షల పార్టీ నాయకులతో కలిసినిరసన చేపట్టి తాసీల్దార్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడి అప్రజాస్వామిక మన్నారు. దాడి చేసివారిని కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, బీఆర్ఎస్ రుద్రంగి గ్రామ శాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్, కాంగ్రెస్‌మండల బీసీ అధ్యక్షుడు గండి నారాయణ, బిజెపి మండల ఉపాధ్యక్షుడు గండి శ్రీనివాస్, నాయకులు



గంగం మహేష్, కంటె రెడ్డి, మాడిశెట్టి ఆనందం, ఎర్రంగంగ నరసయ్య, బండారి నర్సయ్య, గొల్లెం నర్సింగ్, కొమిరె శంకర్, దయ్యాల శ్రీనివాస్, ఇప్ప నరేష్, గడ్డం గణేష్, నేదురీ సునీల్, అక్కనపెల్లి నరసింగరావు,పరంకుసం అచ్చుత్, నరసయ్య, రమేష్, దయ్యాల జాన్, రాగుల కొండయ్య, తుమ్మనపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు జస్టిస్ బిఆర్ గవాయిపై దాడికి నిరసన

ప్రభాతవార్త కోనరావుపేట:



సుప్రీంకోర్టు జస్టిస్ బీర్ గవాయిపై దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేసి తహసిల్దార్ వరలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి మాట్లాడుతూ దాడి చేసిన వ్యక్తికి వెంటనే శిక్ష పడాలి, అంతేకాకుండా దీని వెనుక ఉన్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. సుప్రీంకోర్టులో ప్రజాస్వామ్యవాదులుగా గుర్తించబడిన సీనియర్ జడ్జీల తో విచ్చరణ జరిపించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి సంఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు కొమ్ము రాజశేఖర రాజయ్య శేఖర్ తదితరులు ఉన్నారు.

## బంద్‌కు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు

సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్

చందుర్తి అక్టోబర్ 17 ప్రభాతవార్త:



నేటి తెలంగాణ బంద్‌కు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని చందుర్తి సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం చందుర్తి మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ బంద్ పై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ తెలంగాణ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ ఇచ్చినట్టే ఇచ్చి వెనక్కు తీసుకున్నట్టు కనబడుతుందన్నారు, ఇప్పటికైనా కేంద్ర,,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి తొమ్మిదవ డిక్లరేషన్‌లో చేర్చి బీసీ రిజర్వేషన్లు సాధించాలన్నారు. లేనిచో బీ ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతా మన్నారు. శనివారం బంద్‌కు అన్ని వర్గాల వ్యాపార సంస్థలు, అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిలక పెంటయ్య, బీ ఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ విభాగం నియోజకవర్గ అధ్యక్షులు ఈర్లపల్లి రాజు బీ ఆర్ఎస్ నాయకులు మరాటి మల్లిక్, బైరగోని రమేష్. కుమ్మరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈజీఎస్ పనుల బిల్లులను త్వరగా అందజేయాలని మంత్రి సీతక్కకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్క ను వారి కార్యాలయం లో కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .జగిత్యాల నియోజకవర్గం లో పూర్తయిన ఈజీఎస్ ఈ జి ఎస్ పనుల బిల్లులను త్వరిత గతిన మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు సానుకూలంగా స్పందించిన మంత్రి బిల్లుల మంజూరు కు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జగిత్యాల నియోజకవర్గం లో నూతన అంగన్వాడి భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంత్రి గారిని ఎమ్మెల్యే కోరారు.

## డిసిసి అధ్యక్ష పదవి రేసులో బుర్ర రవితేజ గౌడ్

-ఏఐసీసీ అబ్జార్వర్ కు ధరఖాస్తు అందజేత

కోనరావుపేట రూరల్, ప్రభాత వార్త:



రాజన్న జిల్లా అధ్యక్ష పదవి రేసులో రాష్ట్ర ప్రచార కమిటీ కార్యవర్గ సభ్యులు బుర్ర రవితేజ గౌడ్ నిలిచారు. మండలం లోని కొలనూరు గ్రామానికి చెందిన బుర్ర రవితేజగౌడ్ గురువారం డిసిసి పదవి దరఖాస్తును జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జార్వర్ శ్రీనివాస్ వి మన్నెకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా, రాష్ట్ర స్థాయి పార్టీ పెద్దల ఆశీస్సులు తీసుకుని దరఖాస్తు చేసుకున్న తనకు అవకాశం కల్పించాలన్నారు. గత 6 సంవత్సరాలుగా ప్రత్యక్ష రాజకీయాల్లో ఉంటూ, పార్టీ పిలుపు ఇచ్చిన కార్యక్రమాల్లో పాల్గొనడమే కాకుండా తెరవెనుక పార్టీ బలోపేతానికి , పార్టీ మానిఫెస్టో కోసం పలు అంశాలను అందించాన న్నారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడిగా నిరుద్యోగుల పక్షాన కాంగ్రెస్ ఓయు జేఏసీ తరపున కొట్లాడి, గత ఎన్నికల్లో యువకుల దృష్టి కాంగ్రెస్ వైపు తిప్పడానికి కృషి చేశానన్నారు. ఎన్నికల ముందు రాహుల్ గాంధీ తలపెట్టిన బీసీ డిక్లరేషన్ కి విలువైన అంశాలను అందించాననని, రెండు పర్యాయాలు టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ గా , ప్రస్తుతం ప్రచార కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతున్నానన్నారు. పార్టీ పెద్దల సూచనల మేరకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తా మన్నారు. జిల్లా కాంగ్రెస్ పెద్దల ఆశీర్వాదంతో పార్టీ వైభవాన్ని మరింత పెంచుతామన్నారు.తన వెంట కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, లీగల్ టీం సభ్యులు, యువకులు మద్దతు తెలిపారు.

## బీసీల ఐక్యత కోసం పోరాడుదాం

-బంద్‌ను విజయవంతం చేయాలి

జిల్లా కార్యదర్శి నూనె మల్లేష్ యాదవ్

కోనరావుపేటరూరల్,ప్రభాతవార్త:



తెలంగాణలో బీసీల రిజర్వేషనుల కోసం పోరాడవలసిన సమయం వచ్చిందని బీసీ సంక్షేమ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి నూనె మల్లేష్ యాదవ్ అన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్టం లో 42 శాతం బీసీ రిజర్వేషన్లను రక్షించుకోవడమే ధ్యేయంగా, బీసీ జేఏసీ పిలుపు మేరకు ఈ నెల 18న తెలంగాణ బంద్‌కు ప్రతి ఒక్కరు సహకరిం చాలన్నారు. అన్ని సంఘాలు,వివిధ రాష్ట్ర రాజకీయ పార్టీలు ఈ బంద్ కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ఇచ్చి,బంద్ లో పాల్గొని విజయవంతం చెయ్యాలన్నారు. తెలంగాణ రాష్టంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీచేసిన జీవో నెం. 9 పైన హైకోర్టు స్టే విధించడం, ఆ తర్వాత ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చి తిరిగి వెనక్కి తీసుకోవడం బీసీల కు అత్యంత బాధాకరమైన విషయమన్నారు. కోర్టు లో నిలబడని జీవో తీసుకువచ్చి బీసీలను మోసం చేసిందని,మాధవరెడ్డి కేసులో సమర్థవంతంగా వాదించడం లో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైం దన్నారు. బీసీలను మోసం చేసే కుట్రలో భాగమని, ఆయన మండిపడ్డారు. రిజర్వేషన్లకు సంబంధించిన విషయంలో కాంగ్రెస్ ప్రభు త్వం అవలంభిస్తున్న నిరక్ష్య ధోరణి, ద్వంద్వ వైఖరిని నిరసిస్తూ అన్ని పార్టీలు బీసీ లుకు అన్యాయం చేస్తున్నాయని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ ను విజయ వంతం చేయాలకోరారు.

# వేములవాడ వార్త

## రైతులకు ఉచిత కోడెల పంపిణీ

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని తిప్పాపూర్‌లో గల శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో రైతులకు ఉచిత కోడెల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై రైతులకు కోడెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రైతులకు ఉచిత కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రైతులకు నేరుగా కోడెలను పంపిణీ చేయడం వలన వారు వ్యవసాయానికి ఉపయోగిస్తున్నారని అన్నారు. రైతులు కోడెలను చక్కగా చూసుకుంటూ సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. రైతులకు పంపిణీ చేసిన కోడెలను అప్పుడప్పుడు తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. కోడెలను ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వేములవాడలో అధునాతన సౌకర్యాలతో 40 ఎకరాల్లో సువిశాల స్థలం గోశాల నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. దీనికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామ్నారు.

## శృంగేరి జగద్గురు రాక సందర్భంగా అన్ని ఏర్పాట్లు

– ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:



శృంగేరి జగద్గురులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామి వారి ధర్మ విజయ యాత్రలో భాగంగా ఈ నెల 19, 20 తేదీలలో వేములవాడకు రానున్న సందర్భంగా ఘనంగా స్వాగతం పలికేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థాన ఆవరణలోని ఓపెన్ స్లాబ్‌లో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర శర్మ జగద్గురు పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, నాభూతో నా భవిష్యత్ అనేలా స్వాగతం పలకాలన్నారు. రాష్టంలోనే ఎక్కడా లేని విధంగా స్వాగత ఏర్పాట్లు ఉండాలని, ఆకాశమే హద్దుగా ఎవరికీ నచ్చిన రీతిలో ఆధ్యాత్మిక చింతతో ఏర్పాట్లు చేయాలన్నారు. వేములవాడ పట్టణంతోపాటు పరిసర మండల ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలన్నారు.

## రాజన్న సేవలో ఎఐసిసి అబ్జర్వర్

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంను ఎఐసిసి అబ్జర్వర్ శ్రీనివాస్ వి మన్నే శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి, వేదో ఆశీర్వచనం అందజేశారు.

## అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విజయ్ యాదవ్

వేములవాడ, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శీలం విజయ్ యాదవ్ నియమితుల య్యారు. ఈ మేరకు హైదరాబాద్ శుక్ర వారం సినీ నటుడు అల్లు అర్జున్‌ను శీలం విజయ్ యాదవ్ కలిశారు. తన నియా మకానికి సహకరించిన నిర్మాత బన్నీ వాసు, శరత్, సందీప్, రాష్ట్ర అధ్యక్షులు అంజిలకు విజయ్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం కృషి

**-యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్**

మంథని ప్రభాతవార్త:

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అంకితభావంతో కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశం లో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి బండా కిషోర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల కమల్ ఎరుకల ప్రవీణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు సూచన ల మేరకు యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఆదేశానుసారం కాంగ్రెస్ గ్రామ కమిటీలను రద్దు చేయడం జరిగిందన్నారు. మండల, పట్టణ యూత్ కాంగ్రెస్ నూతన కమిటీలు వేయటం జరుగుతుందన్నారు. సమావేశంలో యువజన కాంగ్రెస్ నాయకులు గత పది సంవత్సరాలు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేసుకోవడం జరిగిందన్నారు. గడిచిన 20 నెలల్లో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు వేల కోట్లు మంథని నియోజక వర్గానికి తీసుకువచ్చారని మంథని నియోజకవర్గంలో హాస్పిటల్స్, స్కూల్లో, రోడ్లు, భవనాలు లు అన్ని కులాల సంఘాలకు భవనాలు, కమ్యూనిటీ హాలు, రింగ్




రోడ్లు మౌలిక సదుపాయాలను కల్పించడంలో వారు ఎంతో కృషి చేశారని వారు సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా శ్రీనుబాబు నిత్యం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ కార్యకర్తను వెన్నుతట్టి ప్రోత్సహించి ఆర్థికంగా రాజకీయంగా ముందుకు పోయే విధంగా వారు పాటుపడుతున్నారని తెలిపారు. నూతన కమిటీ సంబంధించి క్లస్టర్ల వారీగా ఇంచార్జి లను నియమించడం జరిగిందన్నారు. మండలంలో ఉన్న అన్ని గ్రామాల సీనియర్ నాయకులతో మమేకమవుకుంటూ గ్రామాల్లో యువజన కాంగ్రెస్ అధ్యక్షుని నియామకం కోసం అందరూ సహకరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో మంథని మండలంలోని అన్ని గ్రామాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతో ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూమి

**-అక్రమ కట్టడాన్ని తొలగించాలని కలెక్టరుకు ఫిర్యాదు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి 18 వార్డు చందపల్లికి వెళ్లే రోడ్డులో అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతుందని రాష్ట్రీయ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు జాపతి రాజేష్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్కు, ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి వారు అనుమతి లేకుండా కట్టుకునే చిన్నచిన్న నిర్మాణాలకే పారలు, తట్టలు, పనిముట్లు ఎత్తుకెళ్లే మున్సిపల్ సిబ్బందికి, పట్టణ నడిబొడ్డున అక్రమ దర్గా నిర్మాణం కనిపించడం లేదా అని నిలదీశారు. ఇదిలా ఉండగా పలు హిందూ సంఘాలు సైతం అక్రమ దర్గా నిర్మాణం విషయమై మున్సిపల్ కమీషనర్కు సమాచారం ఇచ్చినా పట్టించుకోలేదనే ఆరోపణలు ఉన్నాయని, మున్సిపల్ అధికారులు స్పందించని పక్షంలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని వారు హెచ్చరించారు.

### బిసిలకు 42శాతం రిజర్వేషన్ల అమలులో కాంగ్రెస్ విఫలం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



బిసిలకు 42శాతం రిజర్వేషన్ల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందని బిజెపి నాయకులు అన్నారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని పెద్దపల్లిలో శుక్రవారం బిజెపి మండల, పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల అమలు కోసం బిసి జెఎసి ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర బంద్కు పిలుపునిచ్చిందని, ఈ బంద్కు బిజెపి మద్దతు తెలియజేస్తుందని అన్నారు. బిసిలకు మద్దతుగా స్వచ్ఛందంగా బంద్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్, మండల అధ్యక్షుడు వేల్పుల రమేష్, నాయకులు కరెంగుల శ్రీనివాస్, చిలువేరి సంపత్, చీలాసపు పర్వతాలు, తంగెడ రాజేశ్వర రావు, కావేటి రాజగోపాల్, పోల్సాని సంపత్ రావు, గుడిపాటి సంతోష్, శంకర్, మామిడి ఉమేష్, బడుగు శ్రీనివాస్, గరుడే కిషన్, ఆడెపు రమేష్, దాసరి కృష్ణ, గాదాసి సతీష్, శివయ్య, పురెల రాజేశం, శ్రీధర్, వీరేష్, ముంజ రాజేంద్ర ప్రసాద్, కృష్ణ మోహన్ తదితరులున్నారు.

## ఎన్ఓసి, శానిటేషన్ సర్టిఫికేట్ తప్పనిసరి

**రామగుండం ఇన్ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీ**

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న అన్ని పాఠశాలలు, కళాశాలలు విద్యా సంస్థ నడపడానికి నిరభ్యంతర ధృవీకరణ పత్రం (ఎన్ఓసి)తోపాటు పారిశుద్ధ్య ధృవీకరణ పత్రం (శానిటేషన్ సర్టిఫికేట్) తప్పనిసరిగా కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర ఇన్ఛార్జి కమిషనర్ జె.అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంకా ధృవీకరణ పత్రాలు పొందని విద్యా సంస్థల నిర్వాహకులు నిర్ణీత ధరఖాస్తు ఫారం పూరించి, అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించి ఒక్కొక్క ధృవీకరణ పత్రానికి రూ.10వేల రుసుం చెల్లించి నగర పాలక సంస్థ కార్యాలయంలో సమర్పించినట్లయితే క్షేత్ర స్థాయిలో పరిశీలించి జారీ చేయడం జరుగుతుందని అన్నారు. తనిఖీలు నిర్వహించినప్పుడు చెల్లుబాటులో ఉన్న ఎన్ఓసి, శానిటేషన్ సర్టిఫికేట్ లేనట్లయితే జరిమానా విధించడంతోపాటు సదరు విద్యా సంస్థపై చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. విద్యా సంస్థల నిర్వాహకులు సకాలంలో ధృవీకరణ పత్రాలు పొంది సహకరించాలని కోరారు.

### తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా సావనపల్లి వెంకటస్వామి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



సిఐటియు అనుబంధ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా సావనపల్లి వెంకటస్వామి 3వ సారి ఏకగ్రీవంగా ఎనికయ్యారు. రంగారెడ్డి జిల్లాలో తుర్కయాంజిల్ మన్నెగూడలో జరిగిన యూనియన్ 5వ రాష్ట్ర మహాసభల సందర్భంగా నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో రాష్ట్ర కార్యదర్శి సావనపల్లి వెంకటస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.

## శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు

**-ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్**

బీర్ పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీరుపూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి హుండీ లెక్కింపులో శుక్రవారం రోజు లెక్కించారు. హుండీలు విప్పిలెక్కించగా మొత్తము ఆదాయము రూపాయలు 5,53,403 రూపాయలు వచ్చినట్లు ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్, దేవాదాయశాఖ జగిత్యాల జిల్లా పరిశీలకులు రాజమౌళి , ధర్మపురి దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, బీరుపూర్ పోలీస్ స్టేషన్ పోలీసు సిబ్బంది ,శంకర్, బీరుపూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, దేవస్థానం అర్చకులు వొద్దిపర్తి పెద్ద సంతోష్ కుమార్ , చిన్న సంతోష్ కుమార్, మధు కుమారా చార్యులు, సిబ్బంది జూ అసిస్టెంట్ ఉరిటి రఘు, ఆఫీస్ సబార్డినేట్ వెంకటేష్ , మరియు తిరుమల సేవా గ్రూప్ కరీంనగర్ ఇంచార్జి రవీందర్ సభ్యులు భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

మంథని వార్త

## మీసేవ ఆన్లైన్ సెంటర్ ప్రారంభం

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం రత్నాపూర్ పరిధిలోని బేగంపేట ఎక్స్ రోడ్ వద్ద శుక్రవారం మీసేవ,ఆన్లైన్ సెంటర్ ప్రారంభించారు. ప్రొప్రైటర్ ఊరగొండ శ్రీవాణి రాజ్ కుమార్ మాట్లాడుతూ ఆధార్ అప్డేట్, ఓటర్ ఐడి, క్యాస్ట్ ,ఇన్కమ్ సర్టిఫికెట్లు, రైతులకు, విద్యార్థులకు సంబంధించి ఆన్లైన్ అప్లికేషన్స్,బస్, ట్రైన్ టికెట్లు బుకింగ్ తో పాటు అన్ని రకాల అప్లికేషన్స్ డౌన్లోడ్, డిటిపి వర్క్ చేయబడునని తెలిపారు. బేగంపేట ఎక్స్ రోడ్ పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## తెలంగాణ బంద్కు సంపూర్ణ మద్ధతు

పెద్దపల్లి, ప్రభాతవార్త:




బిసి సంఘాల జెఎసి ఆధ్వర్యంలో నేడు తెలంగాణ బంద్కు తెలంగాణ రాజ్యాధికార పార్టీ సంపూర్ణ మద్దతునిస్తుందని పార్టీ నాయకులు తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్లు బిసిల జపం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నిబద్ధతతో కూడిన తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చిన జీవోతో 42శాతం రిజర్వేషన్ తీసుకరావాలని, లేని పక్షంలో రాబోయే స్థానిక సంస్థల్లో చిత్తుగా ఓడరచి బిసిలను గెలిపించుకుంటామన్నారు. బంద్లో స్వచ్ఛందంగా పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గుండవేణ స్వామి, కాజీపేట ఉదయ్, జిల్లా ఉపాధ్యక్షులు అడ్లూరి గంగారం, జిల్లా నాయకులు బోప్పు జాషువా, ఉమ్మల రాజేందర్, పోలుదాసరి రాజయ్య, న్యాతరీ రాజశేఖర్, ఇందారపు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ను పరిశీలించిన జాయింట్ డైరెక్టర్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



సుల్తానాబాద్ మున్సిపల్ లోని డంపింగ్ యార్డ్ ను శుక్రవారం జాయింట్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సంధ్య పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం లో పలు అంశాలపై మున్సిపల్ కమిషనర్ తో చర్చించి 8వ వార్డు మార్కండేయ కాలనీ లోని డంపింగ్ యార్డు ను బయోమైనింగ్ కోసం కావల్సిన ఏర్పాట్లను త్వరితగతిన పనులను సంబంధిత ఏజెన్సీ సాగర్ మోటార్స్ లిమిటెడ్ తో పనులు వేగవంతం చేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్, మేనేజర్ అలీమొద్దీన్, రాజ్ కుమార్, రమేష్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# విగ్రహ పునః ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి

గొల్లపల్లి, ప్రభాతవార్త :
మండలంలోని అగ్గిమల్ల గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో విగ్రహ పునః ప్రతిష్ట మహోత్సవం లో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.అగ్గిమల్ల గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఆలయ విగ్రహ, నవగ్రహ, ధ్వజస్తంభ, పునః ప్రతిష్ట మహోత్సవాలు శ్రీ సీతారామ చంద్రస్వామి ఉత్సవమూర్తులను ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం రోజున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం గ్రామంలోని దొంగ మల్లన్న ఆలయంలో మొక్కులు



చెల్లించుకున్నారు. ఆంజనేయస్వామి ఆలయంలోని ధ్వజస్తంభ నిర్మాణానికి పదివేల రూపాయల విరాళాన్ని మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ రెవెల్ల సత్యనారాయణ,కసారపు అరవింద్ , కొలగాని మల్లయ్య, నట్ట ఎల్లయ్య , గురిజాల బుచ్చిరెడ్డి ,లక్ష్మణ్,గ్రామ శాఖ అధ్యక్షులు తుల్ల అజయ్, ఆంజనేయులు,రఘుపతి,నేరెళ్ల మహేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వయోజన విద్యా కేంద్రాలు ప్రారంభం

పెగడపల్లి, ప్రభాతవార్త:




మండలంలోని నామాపూర్ గ్రామంలో శుక్రవారం విశ్వ ప్రగామి సంస్థ సహకారంతో ఆరు వయోజన విద్యా కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విశ్వ ప్రగామి సంస్థ ప్రతినిధి మట్టెడ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రయోజన విద్యా కేంద్రాల్లో పనిచేస్తున్న వాలంటీర్లకు పలకలు, బలపాలు, పుస్తకాలు, వైట్ బోర్డ్స్, సోలార్ లైట్లు, ఔషధ మరియు పండ్ల మొక్కలను పంపిణీ చేస్తున్నామని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ క్లబ్ అధ్యక్షులు తుదుముల అనిల్, కుమార్, ఉపాధ్యక్షులు దప్పు పోచయ్య, ఫెసిలిటేటర్ ఎలగందుల శ్రీనివాస్ వయోజనులు వాలంటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రాష్ట్ర బంద్‌కు దళిత హక్కుల పోరాట సమితి సంపూర్ణ మద్దతు

డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్

పెగడపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ బంధు పిలుపుకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు దళిత హక్కుల పోరాట సమితి జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ తెలిపారు.పెగడపల్లి అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో భూమేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు.బీసీ రిజర్వేషన్ బిల్లు అమలయితే విద్యార్థులకు, రాజకీయ నిరుద్యోగులకు, నిరుద్యోగ యువతి యువకులకు పేద బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శనిగారపు ప్రవీణ్, డిహెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాచర్ల సురేష్, గర్వందుల రాజశేఖర్, నాయకులు జుట్టు శేఖర్, సిగిరి రాజకుమార్, సిపెల్లి బాబు, పాదం కొమురయ్య, బైర రాజయ్య,తోడేటి సంజీవ్, మహమ్మద్ నబి, బొమ్మన సతీష్, జూపాక అరవింద్, ఆవుల తిరుపతి, బొమ్మెన రవి, ఎండి మోలానా, బొమ్మన రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం

గంగాధర,ప్రభాత వార్త:
మండల కేంద్రం లోని గోపాల్ రావు పెల్లి గ్రామ నికి చెందిన రసూరి శంకరయ్య (53) అప్పుల బాధలు భరించలేక గురువారం రోజున ఉదయం 10 గంటలకు ఇంట్లో నుండి పనికి వెళ్తున్నని చెప్పి వెళ్లి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తునట్లు గంగాధర ఎస్ఐ వంశీ కృష్ణ తెలిపారు

## ప్రశ్నిస్తే దాడులు చేస్తారా

బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రావుల రమేష్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:
మానకొండూర్ నియోజకవర్గంలో అధికారపార్టీ కాంగ్రెస్ నాయకులు పిచ్చి రాజకీయాలు మానుకోవాలని, ప్రశ్నిస్తే దాడులు చేస్తారా అని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రావుల రమేష్ ప్రశ్నించారు. బెజ్జంకి మండలం గుండారంలోని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఇంటిపై జరిగిన దాడిని ఆయన ఒక ప్రకటనలో ఖండించారు. దాడుల సంస్కృతి మంచి పద్ధతి కాదని హితువు పలికారు. విలేకరుల సమక్షంలో పదేళ్ల పాటు ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తిని మాట్లాడలేని బాషలో తిడితేనే.. రసమయి బాలకిషన్ స్పందించారని, ఇదేం పద్ధతని వార్నింగ్ ఇస్తే తట్టుకోలేక కేసులు పెట్టించి.. దాడులు చేయడం సిగ్గు చేటన్నారు. అధికారాన్ని ఎంజాయ్ చేయండని, ప్రజలకు సేవ చేయండని సలహా ఇచ్చారు. ఇదే పద్ధతి కొనసాగితే తాము కూడా మీ పద్ధతి ప్రకారమే జవాబు ఇస్తామని రావుల. రమేష్ హెచ్చరించారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

శంకరపట్నం, ప్రభాతవార్త:



శంకరపట్నం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 62 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 17లక్షల 46వేల రూపాయలు మంజూరైనట్టు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. 20 విడుతలో మంజూరైన ఈ చెక్కులను శుక్రవారం శంకరపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ శంకరపట్నం మండలానికి ఇప్పటి వరకు సీఎంఆర్ఎఫ్ కింద 1005 మందికి 2,50,13,000 రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. ఆర్థికపరమైన సమస్యలు ఉన్నప్పటికీ పేదలను వైద్యపరంగా ఆదుకోవాలనే ఉద్దేశంతో సీఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక సహాయం అందించే ప్రక్రియను ప్రభుత్వం నిరాటంకంగా కొనసాగిస్తున్నదన్నారు.

## నేటి బంద్ ను విజయవంతం చేయండి

**చందుర్తి అక్టోబరు 17 ప్రభాతవార్త:** బీసీ ల రిజర్వేషన్ల చట్టబద్ధత కోసం బీసీ సంఘాలు ఇచ్చిన బందుకు సంపూర్ణ మద్దత్తు ఇస్తున్నామని జాతీయ మాలమహానాడు జిల్లా అధ్యక్షులు నీరటి. శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం అయన మాట్లాడుతూ దేశంలో ఉన్న 5 శాతం ఉన్న ఓసీలు, ఓబీసీ ద్వారా 10 శాతం రిజర్వేషన్ అనుభవిస్తున్నారన్నారు. అత్యధికంగా 25 శాతం ఉన్న బీసీలు 42 శాతం అడుగుతే తప్పేంటి అన్నారు. బీసీలకు సరియైన న్యాయం జరిగే వరకు జాతీయ మాల మహానాడు అండగా నిలుస్తుందన్నారు.

### చెరువు కట్టను పరిశీలించిన డ్యామ్ సేఫ్టీ అధికారులు

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**జగిత్యాల మండలం కండ్లపల్లి చెరువు కట్ట నీటి ప్రవాహం ఎక్కువై ఈ మధ్యనే కుంగిపోవడంతో ప్రమాదం పొంచి ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు దీనిపై నీటిపారుదల శాఖ డ్యామ్ సెఫ్టీ అధికారుల టీం విశ్రాంత ఎన్ఈసీ రామరాజు, సెఫ్టీ అధికారిణి విజయలక్ష్మి, నీటిపారుదలశాఖ ఈఈ ఖాన్, జియాలోజిస్టు పద్మరాజు శుక్రవారం నాడు కట్టను పరిశీలించారు.

# ధర్మపురి వార్త

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

పెగడపల్లి, ప్రభాతవార్త:



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని పెగడపల్లి ఎంపీడీవో శశి కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నంచర్ల గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శ్రీకాంత్, కార్యదర్శి నవీన్‌కుమార్,నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, బుర్ర తిరుపతి, సాయిల రాకేష్ తదితరులు ఉన్నారు.

## రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

**-జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్**

ధర్మపురి-ప్రభాతవార్త:



రైతులు వ్యవసాయ సాగుతో పాటు ,పండించిన పంటలను విక్రయించే విషయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ అన్నారు. ధర్మపురి మండలంలోని తుమ్మెనాల గ్రామంలో రైతులకు వ్యవసాయానికి సంబంధించి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. పత్తి పంటను సీసీఐకి అమ్మే విధానం గురించి అవగాహన కల్పిస్తూ,సీసీఐ కేంద్రానికి తీసుకుపోవడానికి ముందుగా కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. అలాగే కపాస్ కిసాన్ యాప్ గురించి అవగాహన కల్పించారు. అలాగే వరి పంట కోసేటప్పుడు హార్వెస్టర్ యొక్క ఫ్యాన్ స్పీడ్ 1820 ఎం ఎం గా ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానంతో పంట దిగుబడి పెరుగుతుందని, దాంతో రైతులకు లబ్ధి చేకూరుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడి పిల్లలకు అక్షరాభ్యాసం

**పెగడపల్లి, ప్రభాతవార్త:** మండలంలో ని సుద్దపల్లి గ్రామం రెండో అంగన్వాడి సెంటరు లో పిల్లలకు శుక్రవారం సూపర్వైజర్ మహేశ్వరి అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రజిత ఆయా, ఆశ కార్యకర్త, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# అసంపూర్తి నిర్మాణాల గ్రామపంచాయతీలు

◆నిధులు మంజూరైనా పనుల్లో జాప్యం◆శిథిల భవనాల్లోనే సిబ్బంది విధులు

ప్రభాత వార్త కొనరావుపేట:





గ్రామపంచాయతీ భవనం లేక ఇబ్బంది పడుతున్నారు. నూతన భవనానికి నిధులు మంజూరైనా నిర్మాణం పూర్తికాకపోవ దంతో ఇక్కట్లు ఎదురవుతున్నాయి. శిథిలమైన భవనాల్లో అరకొర వసతుల మధ్య సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు.మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ భవనం శిథిలావస్థకు చేరుకుంది. ఇదే భవనంలో సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. సభలు, సమావేశాలు జరు పుకునేందుకు కూడా సరిపడా స్థలం లేకపోవడంతో ఎలాంటి సమావేశాలైనా భవనం ముందు ఉన్నచెట్ల కింద టెంట్లు వేసి నిర్వహించుకోవాల్సి వస్తోంది. మండలకేంద్రం అయినా పనుల్లో జాప్యం జరుగు తుండడంతో ప్రజలు అసంతృప్తివ్యక్తంచేస్తున్నారు. మండలకేంద్రంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఉపాధిహామీ నిధులనుంచి రూ. 50 లక్షలు నిధులు మంజూరయ్యాయి20 లక్షలు నిధులతో పనులు చేపట్టిన కాంట్రాక్టర్ కొంతమేర పనులు పూర్తిచేశాడు. డీఎంఎఫ్ నిధులు రూ.30 లక్షలు ఏడాది న్నర క్రితం మంజూరయ్యాయి. కానీ ఇప్పటివరకు ఎలాంటి పనులు జరుగడంలేదు. దీంతో గ్రామస్తుల కు అధికారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితికొనరావుపేట మండలంలోని 21 గ్రామాలున్నాయి. 7 నూతన గ్రామ పంచాయతీలు ఏర్పడ్డాయి. 17చెట్ల కిందే సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారుగ్రామాల్లో పంచాయతీ భవనాలకు ఉపాధిహామీలో ఒక్కో భవనానికి రూ. 20 లక్షలు మంజూర య్యాయి. ఇందులో సుద్దాల, కొండాపూర్, రాజన్న గొల్లపల్లి (కొలనూర్)లో భవనాలు పూర్తయ్యాయి. కనగర్తి, మల్కపేట, వట్టిమల్ల, గోవిందరావుపేట తండా, మరిమడ్ల, మామిడిపల్లి గ్రామాల్లో పనులు జరుగుతున్నాయి. ఎగ్లాస్పూర్లో స్థలంలేక పనులు జరుగడంలేదు. కొలనూర్, పల్లిమక్త గ్రామాల్లో పాత భవనాలను కూల్చివేసే పనులే ఆగిపోయాయి. ఇకనైనా అధికారులు త్వరగా నూతన గ్రామపంచాయతీ నిర్మాణాలను చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

### పంచాయతీ భవనాలను త్వరలోనే పూర్తి చేస్తాం

**పంచాయతీరాజ్ ఏఈ అంజయ్య**

కొనరావుపేటలో టెండర్లు పూర్తికాగానే జీపీ భవనానికి మిగతా పనులు పూర్తిచేయిస్తాం. మిగతా గ్రామాలలో పూర్తి చేపిస్తాం పనులు మొదలు పెట్టిన గ్రామాలలో త్వరలోనే పనులు ప్రారంభమయ్యేలా చేస్తాం

# ధాన్యం కొనుగోలు పకడ్బందీగా నిర్వహించాలి

**కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




ధాన్యం కొనుగోలు పకడ్బందీగా నిర్వహించడం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు..శుక్రవారం కలెక్టరేట్లో ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో వరి కోతలు ప్రణాళికాబద్ధంగా జరిగేలా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లాలో ప్రారంభించాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేరకు టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, వెయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, ఇతర సామాగ్రి సిద్ధం చేసుకోవాలని, కొనుగోలు సిబ్బందికి అవసరమైన మేరకు శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు కాంట చేయాలని ఎదురుచూసే పరిస్థితి రాకుండా చూడాలని అన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వివరాలు ట్యాబ్ ఎంట్రీ జరిగేలా సిబ్బంది నియమించుకోవాలని తెలిపారు.2025 వానాకాలం సీజన్ నందు ధాన్యం నగదు,బోనస్ నగదు 48 నుంచి 72 గంటల లోగా రైతులకు ఖాతాలలో జమ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.గత సీజన్ అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత సీజన్ మరింత మెరుగ్గా ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. వ్యవసాయ శాఖతో సమన్వయం చేసుకుంటూ జిల్లాలో కొనుగోలు కేంద్రాలను వరి కోతల కంటే ముందుగానే ప్రారంభించాలని అన్నారు. దీపావళి తర్వాత వరి కోతలు వేగం కానున్న నేపథ్యంలో జిల్లాల్లో గన్ని బ్యాగులు, ధాన్యం రవాణా ఏర్పాట్లు, ధాన్యం సెంటర్ లలో ఇన్ ఫ్రా సౌకర్యాల కల్పన పై చర్యలు తీసుకోవాలని అన్నారు. దాన్యం కొనుగోలు క్రమ పద్ధతిలో జరిగేలా ఏర్పాట్లు చేసి సన్నద్ధంగా ఉండాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించ వద్దని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన వస్తువులు కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్, డిపిఓ మనోజ్ కుమార్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి జితేంద్ర రెడ్డి, డిఎం జితేంద్ర ప్రసాద్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోళ్ల ప్రక్రియ మరింత వేగవంతం

**ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

శంకరపట్నం, ప్రభాతవార్త:



రైతుల డిమాండ్ మేరకు వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు, గద్దపాక, తాడికల్, కేశవపట్నం గ్రామాల్లో ఐకేపీ, సింగిల్ విండోల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ వరి ధాన్యం అమ్మకాల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని చెప్పారు. అంతేకాకుండా కొనుగోలు కేంద్రాల వద్ద కావాల్సి న అన్ని వసతులు కల్పిస్తామన్నారు. తూకాల్లో మోసాలకు తావు లేదని ఆయన స్పష్టం చేశారు. తేమ పేరిట కోతలు ఉండమన్నారు. రైతులకు నిర్ణీత గడువులోగా డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని, ఈ మేరకు సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని ఆయన చెప్పారు. రైతులు ధాన్యం విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తేమశాతం తక్కువగా ఉండే టట్టుగా ధాన్యాన్ని ఎండకు బాగా ఆరబోయాలన్నారు. రైతుల కష్టాన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర పెంచిందని, రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు.ఈ కార్యక్రమాల్లో పీసీసీ సభ్యుడు, మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు ఉప్పుగళ్ల మల్లారెడ్డి, గట్టు తిరుపతి గౌడ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కవ్వ పద్మ, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చింతిరెడ్డి పద్మ, తాడికల్, గద్దపాక,మెట్ పల్లి గ్రామాల సింగిల్ విండో అధ్యక్షులు మధుకర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, సంజీవరెడ్డి, పార్టీ నాయకుల బందారు తిరుపతి,మొలంగూరు సదానందం, కీసర తిరుపతి, శంకర్ రెడ్డి, తాడిచర్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

ధర్మపురి,ప్రభాతవార్త:



నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో భూ సమస్యలపై రైతులు అందించే ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. ధర్మపురిలోని తహసిల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీసేవ కు సంబంధించి సర్టిఫికెట్లను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యాలయంలో సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యం,విద్య పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి, వారికి తగు సూచనలు అందించారు. అంతకుముందు ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఆర్డిఓ మధుసూదన్,డీఈఓ కే రాము, తహసిల్దార్ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన టేకు కలప దుంగలు పట్టివేత

**జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసుల మెరుపు దాడి**

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన గసకంటి గంగారెడ్డి తండ్రి రాజయ్య, ఇంట్లో నిల్వ ఉంచిన టేకు కలప దుంగలను పోలీస్, ఫారెస్టు అధికారులుసంయుక్తంగా శుక్రవారం పట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు లక్ష రూపాయల విలువ గల దాదాపు 40 టేకు కలప దుంగలను స్వాధీనంచేసుకొని అటవీ క్షేత్ర కార్యాలయానికి తరలించి కేసు నమోదు చేస్తామన్నారు. ఎవరైన అక్రమంగా చెట్లు నరికిన, అక్రమ కలప తరలించిన వారిపై కఠిన చర్యలుతీసుకుంటామని పోలీస్, ఫారెస్టు అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రాఘవేందర్, పోలీస్, సీసీఎస్ సిబ్బందిపాల్గొన్నారు.

## దరఖాస్తులకు నేడే ఆఖరు

వెయ్యి దాటిన దరఖాస్తులు

చివరి రోజు భారీగా వచ్చే అవకాశం భద్రత ఏర్పాట్లు చేసిన అధికారులు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకునేందుకు శనివారంతో శనివారంతో గడువు ముగియనుంది. దరఖాస్తు ఫీజు పెంచడంతో వ్యాపారులు దరఖాస్తు చేసేందుకు ముందుకు రారని అంతా భావించారు. అందరి అంచనాలను తలకిందులు చేస్తూ మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకునేందుకు వ్యాపారులు పోటీ పడుతున్నారు. ఇప్పటివరకు 94 మద్యం దుకాణాలకు గాని 1034 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు అధికారికంగా ప్రకటించారు. దరఖాస్తు చేసుకునేందుకు మరొక రోజు గడువు ఉండడంతో భారీ సంఖ్యలో దరఖాస్తులు వస్తాయని అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. శనివారం సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తు చేసుకునేందుకు గడువుండగా ఎక్కువమంది వ్యాపారులు ఆఖరి రోజులలో దరఖాస్తు చేసేందుకు ఎగబడడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నేపథ్యంలో శనివారం రాపాలను పెద్ద ఎత్తున తరలివస్తారని పోలీసు భద్రత ఏర్పాట్లు కూడా చేసేందుకు ఎక్సైజ్ అధికారులు రంగం సిద్ధం చేశారు. రెండేళ్ల క్రితం నిర్వహించిన మద్యం దుకాణాల కేటాయింపుల్లో 4వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. ఈసారి కూడా అదే స్థాయిలో దరఖాస్తులు వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటివరకు దరఖాస్తుల సంఖ్య వెయ్యికి చేరుకోవడంతో చివరి రోజున పెద్ద సంఖ్యలో వ్యాపారులు తరలివస్తారని భారీగా దరఖాస్తులు వస్తాయని అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల ద్వారా 31 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. గత ఏడాది కేవలం దరఖాస్తుల ద్వారానే 80 కోట్లకు పైగా ఆదాయం సమకూరింది. ఈసారి కూడా అదే స్థాయిలో దరఖాస్తులు వస్తే దరఖాస్తుల ద్వారా వచ్చే ఆదాయం 100 కోట్లు దాటే అవకాశం ఉంది.

## గురుకుల పాఠశాలలలో కరువైన వసతులు

ఇబ్బంది పడుతున్న విద్యార్థులు
పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం
మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్
జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



గురుకుల పాఠశాలలో వసతుల లేమితో విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారుఈ సందర్భంగా జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ అవగాహన లేని ఆరోపణలు చేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సూటిగా ప్రశ్నించారు 22 నెలల పాటు ఎమ్మెల్యేగా, విప్ గా, మంత్రి గా పని చేస్తు, ధర్మపురి నియోజకవర్గం లో తట్టెడు పట్టి కూడా పోయలేదు ప్రజలు మాట్లాడుకుంటున్నారని అన్నారు..మంత్రి గారు ధర్మపురి ఎంతో అభివృద్ధి చేశానని మాట్లాడుతున్నారు.. ఇలా కాంగ్రెస్ పార్టీ లో ముఖ్యమంత్రి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు అలవాటు మారిందని దుయ్యబట్టారు..అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీరు సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ గా పనిచేస్తున్నారు కదా, నీ శాఖలో ఎస్సీ, ఎస్టీ గురుకుల పాఠశాలు, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఇవన్నీ నీ శాఖ పరిధిలోకి వస్తాయి, వీటిని పర్యవేక్షి చే బాధ్యత మంత్రి కే ఉంటుందని కొప్పుల ఈశ్వర్ గుర్తు చేశారు..గతంలో ఎన్నడూ లేని దుస్థితి ఈరోజు చూస్తున్నామని, రెండు సంవత్సరాల నుండి బెస్ట్ అవైలబుల్ స్కూల్ బిల్లులు రాక స్కూల్ యాజమాన్యాలు విద్యార్థులు స్కూల్ నుండి బయటకు పంపించడం జరిగింది..రాష్ట్రంలోని 25 వేల మంది ఎస్సీ ఎస్టీ స్కూల్ నుండి గెంటేస్తే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేసే, కలెక్టర్లకు వినతి పత్రం అందించే దుస్థితి ఈ రాష్ట్రంలో నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు..కేసీఆర్ 10 సంవత్సరాల కాలంలో కావచ్చు, గతంలో ఎవరు ముఖ్యమంత్రి ఉన్న సమయంలో కావచ్చు ఎప్పుడైనా ఈ దుస్థితి నెలకొందా అని ప్రశ్నించారు..బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో చదివితే ఎస్సీ ఎస్టీ పిల్లలు మాత్రమే, విద్యార్థులను బయటకు పంపిస్తే వారి ఆత్మస్థైర్యం కోల్పోయి వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని అన్నారు..ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లకు 220 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని, అలాగే 600 ప్రైవేట్ భవనాల గురుకులకు 215 కోట్లు బకాయి ఉందని, ఫీజు రీయింబర్స్మెంట్ 10 వేల కోట్ల బకాయిల్లో 600 కోట్ల విడుదల చేస్తామని ప్రభుత్వం చెబుతున్నా ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదని తెలిపారు..గురుకుల పాఠశాలలకు కాంట్రాక్టు ద్వారా కోడి గుడ్లు చికెన్, మటన్ సరఫరా చేసే వారికి బిల్లులు రాక సరఫరా నిలిచిపోయిందని అన్నారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పి ఛైర్మన్ దావసంత సురేష్ బీఆర్ఎస్ నాయకులు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి తదితరు పాల్గొన్నారు.

## ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను గౌరవించాలి

ఏఐసీసీ పరిశీలకులు డాక్టర్ కె జె కుమార్
జగిత్యాల బ్యూరో-ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా కేంద్రంలో గొల్లపల్లి రోడ్డు లో గల ఏబి కన్వెన్షన్ లో కాంగ్రెస్ పార్టీ "సంఘటన్ శ్రీజన్ అభియాన్" కార్యక్రమం ఏఐసీసీ పరిశీలకుడు డా కే జె కుమార్ టిపిసిసి అబ్జర్వర్ కేతురి వెంకటేష్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంకే ఫక్రుద్దీన్ , టీపీసీసీ కోఆర్డినేటర్ బాసిత్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి కోసం దరఖాస్తులు స్వీకరించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఐసీసీ పరిశీలకులు డాక్టర్ కే జై కుమార్ మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ కేంద్రంద్రనాయకత్వం, అధ్యక్షులు ఖర్గే ,సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు దేశంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పార్టీలో నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తల నాయకులను అవకాశాలు ఎప్పటికి ఉంటాయని పేర్కొన్నారుప్రతి గ్రామంలో జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ యొక్క ఉనికిని బలపరిచేందుకు బూత్ కమిటీలు ఏర్పాటు చేయడం, కార్యకర్తలను సమన్వయం చేయడం, ప్రజలతో సన్నిహిత సంబంధాలు నెలకొల్పడం వంటి అంశాలపై చర్చ జరిగిందన్నారు.




## సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:జగిత్యాల మండలం ధరూర్ జడ్ పి హెచ్ ఎస్ క్యాంప్ పాఠశాలలో విద్యార్థుల కోసం పోలీస్ శాఖ సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కార్యక్రమంను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ విభాగం అధికారులు మురళి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు టెక్నాలజీ వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని, అపరిచితుల నుండి వచ్చిన ఎలాంటి లింక్ ఓపెన్ చేయకూడదని, ఇంట్లో తల్లిదండ్రుల ఫోన్ వాడేటపుడు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఒకవేళ ఏదైనా సైబర్ క్రైమ్ జరిగి మన అకౌంట్ నుండి డబ్బులు పోయినట్లయితే వెంటనే 1930 కు కాల్ చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీలత, గంగయ్య, షబానా, ప్రభాకర్, షకీల్, ప్రవీణ్, అనూజ, మనోహర్, కిరణ్, బ్లూ కోట్ సిబ్బంది రాజేందర్, జలీల్ పాల్గొన్నారు.



## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా దరఖాస్తు అందజేసిన జువ్వాడి

మెట్ పల్లి,ప్రభాతవార్త:



అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ జిల్లాల్లో జరుగుతున్న జిల్లా నూతన కమిటీ అధ్యక్షుల ఎన్నిక కోసం దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా అవకాశం ఇవ్వాలని కోరుతూ.. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పరిశీలకులు,మాజీ పార్లమెంటు సభ్యులు జగిత్యాల జిల్లా ఇంచార్జ్ డాక్టర్ జై కుమార్ కు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు శుక్రవారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లతో కలిసి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పరిశీలకులు పక్రుద్దీన్ రామ్, కేతువురి వెంకటేష్,ఎంఏ బాసిత్ లకు కార్యకర్తలతో కలిసి జిల్లా కేంద్రంలో దరఖాస్తును అందజేశారు. ఈసందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ..అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న జిల్లా నూతన అధ్యక్షుల ఎన్నికల్లో భాగంగా,జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా తనకు అవకాశం ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు అందజేసినట్లు తెలిపారు.అనంతరం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పరిశీలకులు మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ జై కుమార్,సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మాజీ మంత్రి జీవన్ రెడ్డి,ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లకు పూల బొకేలు అందజేసి, శాలువాతో నర్సింగరావు సన్మానించారు. ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్పిడీసీఎల్ ఉద్యోగులకు సిపిఆర్ పై అవగాహన సదస్సు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, జాతీయ ఆరోగ్య మిషన్ కలిసి సంయుక్తంగా సిపిఆర్ వారోత్సవాలను అక్టోబర్ 13 నుండి 17 వరకు నిర్వహిస్తోంది.శుక్రవారం నగరంలోని సిడబ్ల్యుసి గోడౌన్ గోదాంగడ్డ ప్రధాన ద్వారం ఎన్పీడీసీఎల్ ఆవరణలో కరీంనగర్ జిల్లా 108 జిల్లా మేనేజర్ సయ్యద్ ఇమ్రాన్, సిబ్బంది ఈఎంటి రాజేందర్ తో కలిసి పట్టణంలోని ప్రజలకు ఎన్పీడీసీఎల్ ఉద్యోగులకు సిపిఆర్ పై అవగాహన కల్పించారు.ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో అకస్మాత్తుగా గుండెపోటుకు గురై శ్వాస తీసుకోవడం,గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు వెంటనే సిపిఆర్ ద్వారా చాతిపై చేతులతో ఒత్తడం,కృత్రిమ శ్వాస ఇవ్వడం చేయాలని,ఇలా చేయడం ద్వారా మనిషి గుండె తిరిగి కొట్టుకోడం ప్రారంభమై మనిషి ప్రాణాలు కాపాడడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరికి సిపిఆర్ పై అవగాహన ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమ చేస్తున్నట్టు చెప్పారు. 108 సిబ్బంది, మురళి రాంభూపాల్ రెడ్డి, శ్రీధర్,రవీందర్, ప్రజలు, పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పాఠశాలల వాలీబాల్ పోటీలకు చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థిని కొండపలుకుల శ్రీనైన ఎంపిక

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



ఈనెల 18 వ తేది నుండిమహబూబ్ నగర్ జిల్లా రాజపూర్ మండలం తిర్మలాపూర్ లో జరగనున్న రాష్ట్ర స్థాయి పాఠశాలల అండర్-17 వయస్సు గ్రూప్ వాలీబాల్ పోటీలకు జగిత్యాల అరవింద్ నగర్ చైతన్య టెక్నో స్కూల్కు చెందిన పదవ తరగతి విద్యార్థిని కొండపలుకుల శ్రీనైన ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సచిన్ తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ చైతన్య టెక్నో స్కూల్ నుంచి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని,గతంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నారాయణపేట లో జరిగిన అండర్ 14 వయస్సు గ్రూప్ పాఠశాలల వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని మంచి ప్రతిభ కనబరచడం సంతోషకరమని, భవిష్యత్తులో జాతీయస్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షి స్తున్నామని తెలిపారు గతంలో ఇదే పాఠశాల నుండి శ్రీనైన వివిధ స్థాయిలలో రాష్ట్రస్థాయి వాలీబాల్, బాస్కెట్బాల్ పోటీలలో విజయాలు సాధించారు. గత సంవత్సరం చత్తీస్గఢ్లోని రాజ్నందగాంలో నిర్వహించిన జాతీయస్థాయి పాఠశాలల అండర్14 బాస్కెట్బాల్ పోటీల్లో కూడా పాల్గొన్నారు వివిధ క్రీడల్లో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తెస్తున్న శ్రీనైనను పాఠశాల యాజమాన్యం ప్రిన్సిపాల్ సచిన్, జి.ఎం ఎం. రాజు, కోఆర్డినేటర్ నాగరాజు, తరగతి బాధ్యులు జీజో, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## డిసిసి అధ్యక్ష పదవి కోసం పెద్దిరెడ్డి రవీందర్ రెడ్డి దరఖాస్తు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కోసం పెద్దిరెడ్డి రవీందర్ రెడ్డి దరఖాస్తు చేసుకున్నారు.జిల్లా కేంద్రంలోని గొల్లపల్లి రోడ్డు లో గల ఓ ఫంక్షన్ హాలులో ఎఐసిసి పరిశీలకులు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్ష పదవి కోసం దరఖాస్తులు స్వీకరించారు. కాగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కోసం బలపెల్లి గ్రామానికి చెందిన పెద్ద రెడ్డి రవీందర్ రెడ్డి దరఖాస్తు చేసుకున్నాడు.

## ప్రమాదాలు జరిగినప్పుడు ఆలస్యం చేయవద్దు

ట్రామా కేసుల్లో ప్రతి నిమిషం విలువైనదే
కరీంనగర్ మెడికవర్ వైద్యులు
జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




ప్రమాదాలు జరిగినప్పుడు ఆలస్యం చేయవద్దని,ట్రామా కేసుల్లో ప్రతి నిమిషం విలువైనదే నని.సెకన్లలో తీసుకునే వేగవంతమైన నిర్ణయం, సరైన వైద్యసహాయం రోగి ప్రాణాన్ని కాపాడగలదని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్య నిపుణులు అన్నారు. వరల్డ్ ట్రామా డే సందర్భంగా శుక్రవారం జగిత్యాల పట్టణంలోని శివ సాయి హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ట్రామా డే ద్వారా ప్రజల్లో ప్రమాదాలపై అవగాహన పెంపొందించడం, రోడ్డు భద్రత నియమాలను పాటించడం, ప్రమాదం జరిగిన వెంటనే ఆలస్యం చేయకుండా సమయానికి వైద్య సహాయం పొందడం ఎంత ముఖ్యమో అవగాహన కల్పించడమే మా లక్ష్యం అన్నారు. మెడికవర్లో ప్రత్యేకంగా శిక్షణ పొందిన బృందంతో, అన్ని విభాగాల (న్యూరో, ఆర్థో, సర్జరీ) సమన్వయంతో 24/7 వేగవంతమైన చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులను ఆసుపత్రికి తీసుకువస్తే వేగంగా రికవరీతోపాటు ప్రాణాలను సులభంగా కాపాడడం సాధ్యపడుతుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమర్జెన్సీ ఫిజీషియన్ సత్యనారాయణ, న్యూరో సర్జన్ రాజీవ్ రెడ్డి, క్రిటికల్ కేర్ నిపుణులు ఉపేందర్ రెడ్డి, ఆర్థోపెడిక్ సర్జన్లు వేణుగోపాల్, రాకేష్, మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్ , సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

# లెదర్ ఇండస్ట్రీస్ పార్కులను వెంటనే పునరుత్పాదించాలి

-- రేపటి బిసి తెలంగాణ రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతు

-- మాదిగ హక్కుల దండోరా



**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధ ప్రతిపాదికన లెదర్ పార్కులను పునరుత్పాదించి అందుబాటులోకి తీసుకురావాలని మాదిగ హక్కుల దండోరా జాతీయ అధ్యక్షులు దండు సురేందర్ మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ తెలిపారు. శుక్రవారం జమ్మికుంట గాంధీ చౌరస్తాలో లెదర్ పార్క్ సాధన చర్మకార ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలో నిర్వహిస్తున్న నిరాహార దీక్షలో మాదిగ హక్కుల దండోరా జాతీయ అధ్యక్షులు దండు సురేందర్ మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 11 సంవత్సరాల కిందట చర్మకారుల, దళితుల అభివృద్ధి కోసం లెదర్ పార్కులను ఏర్పాటు చేయడానికి అప్పుడున్న ప్రభుత్వాలు నిర్ణయం తీసుకున్నాయని, తద్వారా లెదర్ పార్కుల నిర్మాణం కోసం ఉమ్మడి పది జిల్లాలలో స్థలాలు కేటాయించబడ్డాయి, కానీ అవి తెరుచుకోవడానికి మాత్రం ముహూర్తాలు ఖరారు కాలేదని, ఇంకా కొన్ని నిర్మాణం జరగలేదని అన్నారు. ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వాటా కింద 20 శాతం నిధులు కేటాయించి వెంటనే ఓపెన్ చేయాలని, కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చేందుకు సిద్ధం చేయాలని డిమాండ్ చేస్తున్నామని, అందుకు రాష్ట్ర ప్రభుత్వంతో మేము కలిసి నడవడానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే చాలా చోట్ల లెదర్ పార్క్ కోసం కేటాయించిన స్థలాలు దోపిడీదారులతో కబ్జాకు గురవుతున్నాయి కాబట్టి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని వీటిని పునరుత్పాదించాలని, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లలో, ఏటీసీ సెంటర్లో, ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో లెదర్ టెక్నాలజీ ఒక కోర్సుగా ప్రవేశపెట్టి ఆధునిక శిక్షణ కోసం ప్రభుత్వం సహకరించి, ప్రోత్సాహాన్ని అందించాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న కేంద్ర ప్రభుత్వ మంత్రులను కలిసి చర్చిస్తామని, అయినప్పటికి పరిష్కారం లభించకపోతే తర్వాత ఆ పోరాట భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కార్యదర్శి వడ్డెపల్లి శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రేణికుంట్ల కుమార్, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి దొడ్డే రాజేంద్రప్రసాద్, ఇల్లంతకుంట ఎంహెచ్డి అధ్యక్షులు రేణికుంట్ల జాన్, ఇల్లంతకుంట గౌరవ అధ్యక్షులు స్వామి దాసు, చర్మకార సంఘం అధ్యక్షులు మోతే స్వామి, ఉపాధ్యక్షులు మారేపల్లి పోశెట్టి, కార్యదర్శి శనిగరపు సంపత్, వంతడుపుల కొమరయ్య, శనిగరపు శ్రీనివాస్, సముద్రాల రవి, లక్ష్మణ్, దాసరి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దవాఖానలో మెరుగైన సేవలు అందించాలి

-- అంబాల పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య



**కమలాపూర్, ప్రభాత వార్త:** జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఏ. అప్పయ్య అంబాల పల్లె దవాఖాన (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్)ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు, పరిశుభ్రతలను పరిశీలించారు. విద్యుత్ సరఫరా లేకపోవడం, త్రాగునీటి వసతి, మౌలిక వసతుల కల్పన వంటి సమస్యలను పత్రికల ద్వారా, వైద్య సిబ్బంది ద్వారా జిల్లా వైద్యాధికారి దృష్టికి తీసుకురాబడ్డాయని, ఈ సమస్యల పరిష్కారం కోసం జిల్లా వైద్యాధికారి సంబంధిత విద్యుత్ శాఖ సిబ్బందిని పిలిపించుకొని విద్యుత్ కనెక్షన్ కు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ సమస్యతో పాటు కాంపౌండ్ వాల్ నిర్మాణం, నీటి వసతి, ఇతర సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. వైద్య సిబ్బందికి, పల్లె దవాఖానకు సందర్శించే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. వైద్య సేవలను అందించడంలో పల్లె దవాఖాన వైద్యురాలు డాక్టర్ మానస చేస్తున్న కృషిని జిల్లా వైద్యాధికారి అభినందించారు. గర్భిణీ స్త్రీలకు సంబంధించిన వివరాలు, గవర్నమెంట్ హాస్పిటల్ లో డెలివరీల సంఖ్య గురించి ఆమె నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చూడాలని, సాధారణ కాన్పులకు ప్రోత్సహించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలుగా నమోదైనప్పటి నుంచే వారికి తగిన చికిత్స, సూచనలు అందించాలని తెలిపారు. ఫ్రైడే, ట్యూస్ డే, డ్రైడేల గురించి, సీజనల్ వ్యాధుల గురించి, టిబి, హెచ్ఐవి, లెప్రసీ, మొదలైన వ్యాధుల గురించి అడిగి రికార్డులను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చెల్పూర్ లో కంటి స్క్రీనింగ్ టెస్టులు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో శుక్రవారం జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుడిపాటి జైపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యురాలు గుడిపాటి సరితల ఆధ్వర్యంలో పలువురికి కంటి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య నిపుణులు ఇటీవల కంటి శస్త్ర చికిత్సలు జరుపుకున్న 250 మందికి స్క్రీనింగ్ టెస్ట్ ల నిర్వహించారు. శస్త్ర చికిత్స అనంతరం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, ఎలాంటి పనులు చేయకూడదో వారికి వివరించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన 250 మంది తమ కంటి చూపు కోసం ఉచితంగా శస్త్ర చికిత్సలు జరిపించిన జయన్న ఫౌండేషన్ అధినేత జైపాల్ రెడ్డి ని, మాజీ ఎంపిటిసి సభ్యురాలు సరితలను అభినందించారు. తమ చూపు కోసం వారు చేస్తున్న కృషిని కొనియాడారు. తమకు చూపులు ఇవ్వడం కోసం జైపాల్ రెడ్డి, సరితలు చేస్తున్న సేవలను ప్రశంసించారు.

# గుండె పోటు నుండి రక్షించేందుకు విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం వీణవంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుల బృందం చే ప్రిన్సిపాల్ కె. రాజిరెడ్డి అధ్యక్షతన విద్యార్థులకు గుండెపోటు వచ్చినప్పుడు వ్యక్తిని కాపాడేందుకు సిపిఆర్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దీనికి ముఖ్య అతిథిగా హాజరైన వైద్యురాలు వరుణ మాట్లాడుతూ గుండె పోటు వచ్చినప్పుడు అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని కాపాడటానికి సిపిఆర్ విధానాన్ని ప్రయోగాత్మకంగా మ్యాన్ కిన్ బొమ్మ ద్వారా విద్యార్థులకు వివరించారు. వెంటనే 108 అంబులెన్స్ కు ఫోన్ చేసి పిలిచినప్పుడు స్పందన లేకున్న వ్యక్తి శ్వాసను పరిశీలించి సిపిఆర్ చేయాలని కోరారు. దీని ద్వారా చావు బతుకుల్లో ఉన్న బ్రతికించవచ్చునని వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రజనీకాంత్, తేజస్విని, గ్రంథ పాలకుడు ఎన్. రామ్ మోహన్, అధ్యాకులు రవీందర్, భాస్కర్, కత్తెరశాల, శోభన్ బాబు, జైపాల్ రెడ్డి, కరుణ, కల్పన, స్వప్నతో పాటు రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిపి ఎంప్లాయిస్ కార్మికుల 5వ మహా సభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, కార్మికుల 5వ మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమలాపూర్ కార్మికుల మండల అధ్యక్షుడు పురుషోత్తం మాట్లాడుతూ... రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం మొండివైఖరి చూపిస్తుందని విమర్శించారు. ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త విధానాలు కార్మికులకు అన్యాయం చేస్తున్నాయని, వారికి తగిన న్యాయం జరగాలని పురుషోత్తం డిమాండ్ చేశారు. ఈ నెల 24, 25 తేదీల్లో జరిగే రాష్ట్ర మహా సభలకు కార్మికులందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడిని ఖండిస్తూ ధర్నా

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడిని ఖండిసూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఇటీవల భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పై జరిగిన దాడికి నిరసనగా ఈ ధర్నా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ కమలాపూర్ మండల ఇంచార్జి శనిగరపు రవీందర్ మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ దాడి న్యాయ వ్యవస్థ పట్ల తీవ్ర దాడి అని, ఇది కేవలం జస్టిస్ గవాయిపై జరిగిన దాడి మాత్రమే కాదని, భారత రాజ్యాంగం, న్యాయ వ్యవస్థ, దళిత జాతి మొత్తం పై జరిగిన దాడిగా భావిస్తున్నామని ఆయన అన్నారు. దాడికి పాల్పడిన లాయర్ రాకేష్ కిషోర్ పై దేశద్రోహం కేసు నమోదు చేసి అరెస్టు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నద్దునూరి ప్రసాద్, కొయ్యడ రమేష్ మాదిగ, బోయిన సంపత్, జనార్ధన్, పుల్ల శ్రీనివాస్, లచ్చమ్మ, మాట్ల జయ పుల్ల సరోజన, పుల్ల సౌందర్య, మాట్ల స్వరూప, ఒస్కుల రత్నం, కుమారస్వామి, అంకిల్ల రాజమల్లు, అంబటి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో టిజి మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**కమలాపూర్, ప్రభాత వార్త:** జిల్లా కేంద్రంలో నిర్వహించిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీలలో టిజి మోడల్ స్కూల్ కమలాపూర్ విద్యార్థులు మంచి ప్రతిభను ప్రదర్శించారు. ఈ. నిఖిల్ సీఈసీ సెకండియర్, అండర్-19 విభాగంలో రెండవ స్థానం, వి. సుశాంత్ 10వ తరగతి, అండర్-17 విభాగంలో మంచి ప్రదర్శన చేసి మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని కాంస్య పతకాలు సాధించారు. అదే విధంగా 7వ తెలంగాణ స్టేట్ జూనియర్ నిర్బల్ ఛాంపియన్ షిప్ పోటీలలో బి. ప్రవళిక ఎంపీసీ ఫస్టియర్, డి. రుచిత ఎంపీసీ ఫస్టియర్, జిల్లా స్థాయిలో ఎంపికై మహబూబ్ నగర్ డీఎస్ఏ స్టేడియం లో నిర్వహించిన పోటీలలో పాల్గొన్నారు. వాలీబాల్ క్రీడలో ఎన్. శ్రీమన్ 10వ తరగతి, బి. శ్రీహర్ష 10వ తరగతి, అండర్-17 విభాగంలో మండల స్థాయిలో మంచి ప్రతిభను ప్రదర్శించి ఎంపికై ఉమ్మడి జిల్లాలోని ఓ సిటీలో జరిగిన పోటీలలో పాల్గొన్నారు. టిజి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. అనిత విద్యార్థులు సాధించిన విజయాలను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయుడు రాజు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.